





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 18, ఆగస్టు 2024 | 16 పేజీలు


# నేడు పరకాలకు మంత్రి పొంగులేటి



పలు అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ

నియోజకవర్గ అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో రివ్యూ



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకష్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక ఎలిక్యాప్టర్‌లో బయలు దేరి పరకాల నియోజకవర్గ కేంద్రానికి పది గంటల 40 నిమిషాలకు చేరుకోనున్నారు. 2లో..



# నేడు పరకాలకు మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

మండల నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న డిగ్రీ కాలేజికి శంకుస్థాపన చేయనున్నారు. అమృత్‌స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. పరకాల మున్సిపల్ కార్యాలయంలో పలు నియోజకవర్గ అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరితో కలిసి రివ్యూ నిర్వహించనున్నారు. అధికారులతో రివ్యూ అనంతరం రోడ్డు మార్గంద్వారా నియోజకవర్గంలోని గీసుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరగోని రాజ్‌కుమార్ మనుమరాలు నామకరణ మహోత్సవానికి ఎమ్మెల్యేతో కలిసి హాజరవుతారు. అక్కడి నుండి నేరుగా హంటర్‌రోడ్డు ఉర్సుగుట్ట సమీపంలో గల ఆకుతోటఫంక్షన్ హాల్లో సంగెం మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై అక్కడి నుండి కిలా వరంగల్‌లో ఏర్పాటు చేసిన ఎలిప్యాడ్ వరకు చేరుకొని ప్రత్యేక హెలిక్యాప్టర్ ద్వారా వరంగల్ నుండి హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సహకారంతో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తానవంతు కృషి చేస్తానని అందులో భాగంగానే నియోజకవర్గంలోని ఏయే అభివృద్ధి కార్యక్రమాలు అవసరమో పొంగులేటి ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి సైతం నియోజకవర్గ ప్రజల పక్షాన అభివృద్ధి నిధులు కేటాయించాలని మంత్రిని కోరనున్నట్లు రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి పర్యటనను నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేతలకు టెలికాన్ఫరెన్స్ ద్వారా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి శనివారం కోరారు.

# నేడు కుల గణన, బీసీల రిజర్వేషన్‌పై సదస్సు

## జస్టిస్ చంద్రకుమార్, కంచె ఐలయ్య రాక




**ఖమ్మం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా కుల, జనగనణ, బిసిల రిజర్వేషన్, భూ సమస్యపై సదస్సును ఖానాపురంలోని సాగర్ బ్రిడ్జి వద్ద ఎంఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతున్నదని బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకంటి రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా రామారావుతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోడకంటి రాంబాబు మాట్లాడుతూ నేటి ఆదివారం జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రపంచ మేధావి కంచే ఐలయ్య తదితరులు ప్రముఖులు హాజరవుతున్నారని వెల్లడించారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల ఓటు బ్యాంకు కోసం కుల జనగణన నిర్వహించి మీ రాజకీయ వాటాను తెలుస్తామని చెప్పి బహుజన బతుకులు మార్చే అంశంపైన వెనకడుగు వేస్తూ పబ్బం గడుపుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కులగణన నిర్వహించి ఎన్నికల్లోకి వెళ్లాలని, మా వాటా ఎంతో మాకు తేల్చకపోతే ఉద్యమిస్తామని ఖమ్మం వేదికగా ఈ సదస్సును నిర్వహించబోతున్నామని అన్నారు. కంటస్టింగ్ ఎమ్మెల్యే అయితగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన కులాలను సమీకరించి బహుజన రాజ్యాన్ని సాధించిన విప్లవ వీరుడు కనుక ఆ మహనీయుడు జయంతిని బహుజన కులాలు హాజరై జయప్రదం చేయాలని అన్నారు. పెళ్లూరి విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేడు జరగబోయే ఈ సదస్సును బహుజన మేధావులందరూ హాజరై మన హక్కుల సాధనకై ఉద్యమాన్ని రూపొందించుకుందామన్నారు. దళిత నాయకులు పగిడి ముక్కుల విజయకుమార్, గన్నుదెబ్బ రాష్ట్ర నాయకులు సోమరాజు ఈ కార్యక్రమంలో ఉమా యాదవ్ రాచమల్ల, కొప్పుల నాగమణి, దామల్ల జయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సిపిఎంఎల్ మాస్‌లైన్

### - ఛలో రాజధాని పోస్టర్ల ఆవిష్కరణ

**రఘునాథపాలెం ఆగస్టు 17, ప్రభాతవార్త :**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సిపిఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీలక్ష్మి డిమాండ్ చేశారు, మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్నా ప్రజాస్వామ్య గ్యారంటీలు కూడా ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ 22వ తేదీన తలపెట్టిన ఛలో రాజధాని కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోత్ ప్రేమ్‌సింగ్, ఆవుల మంగతాయి,లక్ష్మణ్, ధరావత్ లక్ష్మణ్, కేలోత్ పాపారావు, కూరాకుల నరసయ్య, లింగబోయిన నాగేశ్వరరావు, షేక్ మదార్‌సాహెబ్, గుణగంటి వీరబాబు, ఆడెపు సత్యం, పుప్పాల రామారావు, మాలోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ హత్యకు నిరసనగా స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ర్యాలీ



**ఖమ్మం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

పశ్చిమబెంగాల్లో పిజి మెడిసిన్ విద్యార్థి డాక్టర్ మోమితాను అత్యాచారం చేసి క్రూరంగా హత్య చేసిన సంఘటనకు నిరనసగా శనివారం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు, నగర వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని, డాక్టర్ల వృత్తి గౌరవం పెంచాలని, డాక్టరకు రక్షణ కల్పించాలని, జస్టిస్ ఫర్ మోమిత నినాదాలతో ఉన్న ప్లకార్డులు చేత పట్టుకొని పాఠశాల చిన్నారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్‌లపై అవగాహన పెంచాలని ప్రత్యేక ప్లకార్డ్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంటన చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో డాక్టర్ మోమితపై జరిగిన హత్యకాండ హేయమైన చర్య అని పేర్కొన్నా రు. డాక్టర్లకు సంపూర్ణ రక్షణ కల్పించాలని బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బ్యాడ్ టచ్‌లపై అవగాహన ప్రతినిత్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను విస్తృతపరచాలి..

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వైద్యుల డ్యూటీలపై అయోమయం

ఆసుపత్రిలో శానిటేషన్‌పై మండిపాటు

హాజరు పట్టికల పరిశీలన

వైద్య సేవలపై ఆరా..!?

దిగుమతి అయిన మందులు

'వార్త' ప్రభావం..



**చిట్యాల, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను కలియ తిరిగి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. బాత్రుములను, లట్రీన్‌లను పరిశీలించి అధ్వన్నంగా ఉన్న శానిటేషన్ పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల డ్యూటీలు సక్రమంగా అమలు కావడం లేదని, అటెండెన్స్ రిజిష్టర్‌ల వారిగా పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. గత మూడు మాసాలుగా ఆసుపత్రిలోకి వచ్చిన వారి వివరాలను, వ్యాధుల వివరాలను ల్యాబ్ నుండి తెప్పించుకొని పరిశీలించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న పలు ఆసక్తికర విషయాలను తెలుసుకొని అవక్కయ్యారు. ప్రభుత్వ వైద్య సేవలను రోగులకు అందించేందుకు ఆసుపత్రిలో అన్ని వస్తువులను కల్పించడం జరిగిందని తెలిపారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఛీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో డెంగ్యూ, సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్యులు అందుబాటులో ఉండి వైద్యసేవలను విస్తృతపరచాలని ఆదేశించారు. ఆసుపత్రిలోకి వచ్చే రోగుల వివరాలను నమోదు చేసుకొని వారి పరిస్థితిపై నిఘా ఉంచాలన్నారు. ప్రతి నెల సివిల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సిహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్‌లతో కన్వర్జెన్సీ సమావేశాలు నిర్వహించి, గ్రామాల వారిగా రోగుల వివరాలపై చర్చించాలని ఆదేశించారు. వ్యాధుల నివారణపై అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గత ఆరు రోజుల క్రితం సివిల్ ఆసుపత్రిలో మందుల కొరత అనే శీర్షికన 'ప్రభాతవార్త' వార్త కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే. స్పందించిన అదనపు కలెక్టర్ ఆసుపత్రి సందర్శించిన సందర్భంగా మందలు కొరతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. సంబంధిత మహిళా సిబ్బంది, అదనపు కలెక్టర్ సందర్శన సందర్భంగా మందులను దిగుమతి చేయించారు. పెయిన కిల్లర్ ఇంజక్షన్ మినహా అన్ని రోగాలకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తనిఖీ సందర్భంగా శానిటేషన్ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండడాన్ని గమనించి, మెరుగుపరచాలని సంబంధిత సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. అస్వస్థతో వచ్చే రోగులకు ఆసుపత్రి పరిసరాలు అనుకూలంగా ఉండేవిధంగా చూడాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ హైమా, ఎంపిఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, వైద్యుడు శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వక స్వాగతం

**క్రైమ్ ఖమ్మం ఆగష్టు 17, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.శరత్ శనివారం ఖమ్మం నగరానికి విచ్చేశారు. సమాచారం తెలుసుకున్న జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నాగార్జునసాగర్ కెనాల్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న న్యాయమూర్తికి కమీషనర్ పూల మొక్కలను అందచేశారు. అనంతరం పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు.

# ద్విచక్రవాహన అంబులెన్స్ సేవలు ఎప్పుడు?

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

మండలానికి తాజాగా ఐటిడిఎ నుండి ఒక ద్విచక్రవాహన అంబులెన్స్ (ఫస్ట్ రెస్పాండర్ అంబులెన్స్)ను కేటాయించారు. ఏజెన్సీ ప్రాంతలో ఫోర్ వీలర్ అంబులెన్స్‌లు వెళ్లలేని మారుమూల ప్రాంతాల్లో ఎమర్జెన్సీ కేసులను చూసే లక్ష్యంతో మండలానికి అందుబాటులోకి తెచ్చిన ఈ ద్విచక్రవాహన అంబులెన్స్ సేవలు ఇంకా అధికారికంగా ప్రారంభించలేదు. వారం రోజుల క్రితమే ఈ అంబులెన్స్ మండాలనికి కేటాయించగా దానికి ప్రత్యేక శిక్షితుడైన ఆపరేటర్ లేకపోవడంతో గూడూరు పాత పిహెచ్‌సి ప్రాంగణంలోనే దానిని ఉపయోగించకుండా పక్కకు పెట్టి ఉంచారు. పిహెచ్‌సిలో పని చేసే సిబ్బంది నుండే ప్రాథమిక చికిత్స అందించడంలో చురుకుగా విధులు నిర్వహించే ఒక ఉద్యోగికే ద్విచక్రవాహన అంబులెన్స్ నిర్వహణ భాధ్యతను అప్పగించాలన్న ఆదేశాలతో ఈ అంబులెన్స్‌ను కేటాయించినట్లు చెపుతున్నారు. అయితే ప్రస్తుత ఎపడమిక్ సీజన్‌లో పిహెచ్‌సిల ఉద్యోగులందరు బిజీగా ఉన్న కారణంగా ద్విచక్రవాహన అంబులెన్స్ నిర్వహణ భాధ్ యతను ఇంకా ఎవరికి అప్పగించలేదని తెలిసింది. దీంతో ఈ ద్విచక్రవాహన అంబులెన్స్ అల ంకార ప్రాయంగానే ఉండాల్సి న పరిస్థితి నెలకొని ఉంది. ప్రస్తుతం ఈ అంబులెన్స్ నిర్వహణ భాధ్యతను అయె ాధ్యాపురం పిహెచ్‌సికి అప్పగించినట్లు చెపుతుండగా దాని నిర్వహణకు ఇంకా ఎవరినీ కేటాయించలేదని ఆ పిహెచ్‌సి వైద్యాధికారి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మారుమూల ప్రాంతాల్లోని రోగులకు ప్రాథమిక చికిత్స అందిం చేందుకు ఉపయోగపడే విధంగా కేటాయించిన ద్విచక్ర వాహన అంబులెన్స్ లక్ష్యం నెరవేరే దిశగా ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



# ఎమ్మెల్యేను కలిసిన టియుడబ్ల్యుజె బృందం

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

టియుడబ్ల్యుజె(ఐజెయు)గూడూరు మండల కమిటీ ప్రతినిధులు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక తర్వాత తొలిసారిగా కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటి ప్రతినిధులు జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే ధృష్టికి తెచ్చి వాటి పరిష్కారం దిశగా తమకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రధానంగా ఎజెన్సీ ప్రాంతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణి ప్రక్రియ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న క్రమంలో ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో ఉందని, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మంత్రి సీతక్క సహకారంతో ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. జర్నలిస్టుల



సహకారం ఉంటేనే పాలకులు అభివృద్ధికి ఉత్సాహంగా పని చేస్తారన్నారు. జర్నలిస్టులు ధృష్టికి తెచ్చిన పలు విషయాలకు సంబంధించి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల కమిటీ అధ్యక్షుడు గుర్రపు యాకాంబరం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య, మండల కమిటీ ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, నరేష్, యాదగిరి, నవనీత్, రవి, అజయ్, నర్సింహా, వీరస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం వేడుకోళ్లు

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో ఈ సంవత్సరం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అటు రైతులను, మండల ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. వర్షాకాలం ప్రారంభమైననాటి నుండి ఇప్పటి వరకు ఒక్క గట్టి వర్షం కూడా పడకపోవడంతో వరదలు రాక, చెరువులు నిండక రైతుల పంటల సాగు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరుల ఆధారంతోనే నార్లుపోసి, నాట్లు వేసిన రైతాంగం వర్షాల కోసం ఆశగా ఎదరుచూస్తోంది. ఇప్పటికే ఆగస్టు మాసంలో సగం రోజులు గడిచిపోగా ఈ నెల చివరి వరకైనా భారీ వర్షాలు కురవకపో తాయా...చెరువులు, కుంటలు నిండకపోతాయా అనే ఆశాభావంతో ఉన్నారు. కనిపించిన దేవుళ్లకల్లా మొక్కుతున్నారు. గత నెల నుండే వర్షాల కోసం వనభోజనాలకు వెళ్లడం, కప్పల ఆట ఆడడం, కోలాటాలు వేయడం చేయగా తాజాగా మండలంలోని రాజనపల్లి గ్రామంలో కూడా వర్షాల కోసం ఉయ్యాల పాటలతో దేవతలను ప్రార్థించారు. రెండు రోజుల క్రితం ఆ గ్రామానికి చెందిన మహిళలు ఉయ్యాల పాటలతో వర్షాలు కురియాలంటూ సందడి చేసారు. ఇప్పటికైనా వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.

## ప్రభుత్వ నిబంధనలతో రైతుల పరేషాన్

*కేసముద్రం, ఆగస్టు 17, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబానికి రూ.2 లక్షల పంట రుణాల మాఫీని ప్రకటించినప్పటికీ అందుకు పెట్టిన నిబంధనలతో చాలామంది రైతులు పరేషాన్ అవుతున్నారని, అర్హులైన రైతులు సగం మంది ఇప్పటి వరకు రుణమాఫీకి నోచుకోలేదని మండలానికి చెందిన జై కిసాన్ రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షుడు సంకపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. రేషన్‌కార్డు లేనివారికి, బ్యాంక్ ఆధార్‌కార్డు మిస్ మ్యాచింగ్ అయిన వారికి, పట్టా పాస్‌బుక్ వారసులకు మార్చిన వారికి మాఫీ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకవైపు రైతు రుణమాఫీ చేసామని సంబురాలకు పిలుపునిస్తుంటే అందులో రుణం మాఫీ అయిన సగం మంది రైతులే సంబురంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాత్రమే మాఫీ చేస్తుండగా ఆపైన రుణాలు ఉన్నవారి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీంతో సంబంధిత రైతుల్లో ఆందోళన తప్పడం లేదన్నారు. రుణమాపీ విషయంలో స్పష్టమైన నిబంధనలు లేకపోవడంతో రైతులు ఇబ్బందుల పాలవుతున్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకొని వారికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## స్కేటింగ్ బాలుడికి మాజీ ఎమ్మెల్యే అభినందన

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*



యూట్యూబ్ సహాయంతో స్కేటిం గ్‌లో ప్రావిణ్యత సాధించిన చెందిన బాలుడు ధారావత్ అఖిల్‌ను మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అభినం దించారు. బాలుడిని శాలువాతో సన్మాని ంచారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ నగరాలకే పరిమితమైన స్కేటింగ్‌ను యూట్యూబ్ సహాయంతో నేర్చుకొని అందులో ప్రావీణ్యత సంపాదించడం అభినందనీయమన్నారు. చిన్న వయసులోనే సామాజిక మాధ్యమాన్ని సరైన రీతిలో ఉపయోగించుకొని తనకిష్టమైన ఈవెంట్‌లో నైపుణ్యాన్ని సాధించుకోవడం హర్షణీయమన్నారు. సమాజంలో సోషల్ మీడియాను అందరుకూడా మంచి పనులకు, సామాజిక శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. పిల్లలందరు అఖిల్‌ను స్ఫూర్తిగా తీసుకొని తాము ఆసక్తి చూపుతున్న ఉపయోగకర అంశాలపై ఇంటర్నెట్ సాయంతో శిక్షణ తీసుకొని వాటిల్లో మరింత ప్రావిణ్యతను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల నాయకులు నీలం దుర్గేష్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, దారావత్ భీమానాయక్, బుర్ర కుమార్, సాయి పాల్గొన్నారు.

## పాఠశాలల్లో రక్షాబంధన్ ఉత్సవాలు

*కేసముద్రం, ఆగస్టు 17, ప్రభాతవార్త*

ఈనెల 19న జరుపుకోనున్న రాఖీపౌర్ణమి పర్వదినంలో భాగంగా శనివారం మండలంలోని వివిధ పాఠశాలల్లో రక్షాబంధన్ ఉత్సవాలను నిర్వహించారు. బిజెపి జిల్లా భాధ్యుడు వోలం శ్రీనివాస్, టిపియుఎస్ మండలశాఖ అధ్యక్షుడు వోమ సంతోష్‌ల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో ఈ ఉత్సవాలు జరిపారు. పిల్లల్లో సోదర భావం, దేశ భక్తిని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలు, కళాశాలలు కేంద్రాలుగా ఈ రక్షాబంధన్ ఉత్సవాలను నిర్వహించినట్లు వారు తెలిపారు. మండలంలోని రంగాపురం, బేరువాడ, కేసముద్రం, పెనుగొండ పాఠశాలల్లో ఈ వేడుక నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజు, శ్రీశైలం, సామల రమేష్ పాల్గొన్నారు.




## కొడుకు స్మృతి కొరకు విగ్రహం ఏర్పాటు

*గంగారం, ఆగస్టు 17, ప్రభాతవార్త*



అకాల మరణం చెందిన కొడుకును మరచిపోలేని తండ్రి అతని విగ్రహాన్ని తన పొలంలో ఏర్పాటు చేసుకున్న సంఘటన గంగారం మండలంలోని కొడిశలమిట్ట గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కొడిశలమిట్ట గ్రామానికి చెందిన ఈసాల సారయ్య అలియాస్ బొట్టు సారయ్యకు ఇద్దరు కుమారులుండగా అందులో పెద్ద కుమారుడైన ఈసాల రాకేష్ గత సంవత్సరం పొలం వద్ద విద్యుత్ మోటారుకు కరెంటు సరఫరా సరిచేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. అప్పటికే అతనికి భార్య, ఒక కూతురు ఉన్నారు. కొడుకు మరణంతో తీవ్ర మనస్తాపానికి గురైన తండ్రి అతని జ్ఞాపకలను మరచిపోలేని పరిస్థితిలో మానసికంగా కృంగిపోయాడు. తన కొడుకు జ్ఞాపకాలు తనకు నిరంతరం గుర్తుండేలా కొడుకు నిలువెత్తు విగ్రహాన్ని తన పొలంలో ఏర్పాటు చేసాడు. నిలువెత్తు తండ్రి ప్రేమకు నిదర్శనంగా నిలిచాడు. కాగా ఆ విగ్రహాన్ని పురోహితుల వేదమంత్రాల మధ్య శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, బూర్క యాదగిరి, పూనెం ప్రభాకర్, మూడిగ పోతయ్య, బచ్చల వెంకన్న పాల్గొన్నారు.

## గూడూరులో వైద్య సిబ్బంది నిరసన ర్యాలీ

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*



కొలకత్తాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో పిజి చదువుతున్న విద్యార్థినిపై ఇటీవల అత్యాచారం జరిపి హత్య చేసిన దారుణ సంఘటనను నిరసిస్తూ ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం గూడూరులో నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. మెడిసిన్ పిజి విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేసారు. ఐఎంఎ పిలుపులో భాగంగా వివిధ ఆసుపత్రుల నుండి తరవచ్చిన వైద్యాధికారులు, సిబ్బంది ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిహెచ్‌సి నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు, అక్కడి నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం, కంబాలపల్లి, కురవి వైద్యాధికారులు యమున, ప్రత్యూష, విరాజిత, మౌనిక, రాంబాబు, శివ, మురళి, ప్రతిభ, నరేష్, డిపిఎంఒ లావరం, పారామెడికల్ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గూడూరులో ఎంసిపిఐయు రాజకీయ శిక్షణా తరగతులు

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐయు జిల్లాస్థాయి శిక్షణా తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ తెలిపారు. ఈనెల 24 నుండి రెండు రోజుల పాటు ఈ శిక్షణా తరుగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్టీ సభ్యులందరూ హాజరయ్యే ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ నిర్మాణం, ప్రజా సమస్యలపై ప్రజాందోళనల నిర్మాణం తదితర అంశాలపై తర్ఫీదునిచ్చే దిశగా వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. శిక్షణా తరగతుల ఏర్పాటుకు జిల్లా నాయకత్వం కృషి చేస్తున్నదని, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# వైద్యురాలి హత్య ఘటనపై ప్రైవేటు ఆసుపత్రుల మూసివేత

**-దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

కాటారం, ఆగష్టు 17, (ప్రభాతవార్త)



పశ్చిమబెంగాల్‌లోని కలకత్తాలో మహిళా వైద్యురాలు మౌమితపై ఈనెల 8న జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు కాటారం మండలంలోని ప్రైవేటు ఆసుపత్రులు, మెడికల్ దుకాణాలు శనివారం బంద్ పాటించాయి. అత్యవసర సేవలు మినహా సాధారణ సేవలు నిలిపి వేశారు. కాటారం మండలకేంద్రంలో ప్రయివేటు ఆసుపత్రి యాజమానులు, సిబ్బంది ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రయివేటు ఆసుపత్రి యాజమానులు మాట్లాడుతూ..ఇలాంటి సంఘటన జరుగడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులపై ఇలాంటి ఘటన జరుగడం ఎంతో కలచివేసిందని అన్నారు. వైద్యురాలిపై సామూహిక అత్యాచారం, హత్య చేసిన దుండగులను వెంటనే ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు. మహిళా వైద్యురాళ్లకు, మహిళా సిబ్బందికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకు వచ్చి వారికి రక్షణ కల్పించాలని కోరారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దుండగులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. నిరసన కార్యక్రమంలో సురేష్ ఆసుపత్రి యాజమాని వెన్నపురెడ్డి సురేష్ రెడ్డి, శ్రీలక్ష్మీ ఆసుపత్రి యాజమాని డాక్టర్ కుమార స్వామి, బాలాజీ ఆసుపత్రి యాజమాని మొగిలి సమ్మయ్య, సాయి ఆసుపత్రి యాజమాని బండి శ్రీనివాస్, భార్గవి ఆసుపత్రి యాజమాని కనకరాజు, రఫీ ఆసుపత్రి యాజమాని డాక్టర్ రఫీతో పాటు ప్రయివేటు ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలకనందకు జాతీయ స్థాయి అవార్డు

**-హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, గ్రామస్థులు**

మల్హర్‌రావు, ఆగష్టు 17, (ప్రభాతవార్త)



ఆర్యాణి సకల కళావేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి నృత్య కళా పోటీలలో ఇటీవల భరతనాట్యంలో గౌతమినంది అవార్డు అందుకున్న అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి బేబి బానోత్ అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని జాతీయస్థాయి నాట్య సౌగంధిక పురస్కార అవార్డుకి ఎంపి అయ్యింది. 8సెప్టెంబర్ 2024 నాడు కరీంనగర్ ఫిలాం భవన్‌లో జరిగే జాతీయ స్థాయి పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డుని అందుకోనున్నారు. కూతురికి అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు, వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**-నిమ్స్ వైద్యులకు మంత్రి శ్రీధర్‌బాబు సూచన**

**-సోషల్ మీడియా ఇంచార్జ్ నాగరాజుకు పరామర్శ**

మల్హర్‌రావు, ఆగష్టు 17, (ప్రభాతవార్త)



మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రో కో-ఆర్డినేటర్ నస్పూరి నాగరాజు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నాగరాజుకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, దుద్దుల సత్యం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

కాటారం, ఆగష్టు 17, (ప్రభాతవార్త)

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీ వేడుకల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అని, తమకు రక్షణగా ఉండాలన్నారు. అంతకముందు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ ముఖ్య ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దోషులను కఠినంగా శిక్షించాలి

**-ప్లకార్డులు, నల్లబ్యాడ్జీలతో ర్యాలీ, నిరసన తెలిపిన వైద్య బృందం**

మహదేవపూర్(కాళేశ్వరం), ఆగష్టు 17, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండల కేంద్రంలో కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ మెడికల్ కళాశాలలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌమిత దెబానాథ్‌పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆగష్టు 8న సామూహిక అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన ఘటన నేపథ్యంలో మహదేవపూర్ సామాజిక ఆరోగ్యకేంద్రంలోని డాక్టర్లు తీవ్రంగా ఖండించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బంద్‌కు పిలుపు మేరకు శనివారం ఆసుపత్రిలోని రోగులకు సేవలను తాత్కాలికంగా నిలిపివేసి డాక్టర్ మౌమిత అత్యాచారం, హత్యను ఖండిస్తూ ఆసుపత్రి దగ్గరి నుండి శ్రీపాదరావు కూడలి వరకు నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ విద్యావతి మాట్లాడుతూ.. వైద్యులు సిబ్బందులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మౌమితపై జరిగిన దాడి నన్ను ఎంతగానో కలచివేసిందని, అత్యాచారం చేసిన దోషులను ఉరితీయాలని అన్నారు. ఇకముందు వైద్యులు సిబ్బందిపై దాడులు జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన చట్టాలు తీసుకురావాలని వైద్యులపై దాడులు చేస్తే కఠిన శిక్షలు పడేలా చట్టం తీసుకురావాలని వారు కోరారు. మహిళ వైద్యులు మహిళల పట్ల జరుగుతున్న అవమానియా దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రిలోని మహిళా సిబ్బందికి రక్షణ కల్పించే విధంగా చూడాలని వారుకోరారు. శనివారం అత్యవసర సేవలు మినహా సాధారణ రోగుల సేవలను నిలిపివేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. నిరసన కార్యక్రమంలో హెడ్‌నర్స్ వినయకుమారి, బాలమణి, స్రవంతి, వెన్నెల, సమత, విజయలక్ష్మీ, తరుణ్, ఏసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, పొన్నం సంతోష్, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి

**-శని త్రయోదశి సందర్భంగా భక్తుల పూజలు**

కాళేశ్వరం, ఆగష్టు 17, (ప్రభాతవార్త)



మహదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు పోటెత్తారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ముందుగా భక్తులు త్రివేణి సంఘమంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శనిత్రయోదశి సందర్భంగా శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయం నవగ్రహాల వద్ద కాలసర్ప, శని పూజలు నిర్వహించే భక్తులతో ఆలయ పరిసర ప్రాంతం కిటకిటలాడింది.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## అత్యాచార హత్య ఘటనను ఖండించిన వైద్య బృందం

**-ప్లకార్డులతో వైద్య బృందం నిరసన**

**-దుండుగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**-మహిళా వైద్య బృందానికి రక్షణ కల్పించాలి**

**-కాటారం పిహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మౌనిక**

కాటారం, ఆగష్టు 17, (ప్రభాతవార్త)



పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కలకత్తా ఆర్‌జికార్ వైద్య కళశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్‌పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 8న జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటనను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీవ్రంగా ఖండించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో సాధారణ సేవలు నిలిపివేశారు. అత్యవసర సేవలను మాత్రమే అందించారు. ఈసందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ..చట్టాలను సవరించైనా దోషులకు శిక్ష విధించాలన్నారు. డాక్టర్లు, సిబ్బందిపై జరుగుతున్నద ఆదులను ఖండించారు. కఠిన శిక్షలు ఉంటేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని చెప్పారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. డాక్టర్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్స్‌లు, ల్యాబ్ టెక్నిషియన్స్, హెల్త్ అసిస్టెంట్స్, ఫార్మసిస్టులు, ఇతర వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు పట్టుకొని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు తిరుపతి, ప్రియాంక, వందన, ఆరోగ్య విస్తరణాధికారి తిరుపతి రెడ్డి, ఏఎన్ఎంలు మనోరమ, లక్ష్మీ, కే.రజిత, పి.రజిత, జే.శ్యామల కే.శ్యామల, పద్మావతి, సుజాత, సరళ, ఫార్మసిస్ట్ రజియ ,లలిత, అసిస్టెంట్ సమ్మయ్య, రాజు, ల్యాబ్ టెక్నిషియన్స్ సాగర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కనుకునూర్‌లో ఐవైసీ సభ్యత్వం ప్రారంభం

మహాముత్తారం, ఆగష్టు 17, (ప్రభాతవార్త)

మండలంలోని కనుకునూర్ గ్రామంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం యూత్ కాంగ్రెస్ మండల అభ్యర్థి జాతోత్ వంశీరాజ్ యువకులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిద్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కనుకునూర్ గ్రామంలో యువకులతో కలిసి యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహాముత్తారం యూత్ కాంగ్రెస్ అభ్యర్థి జాతోత్ వంశీరాజ్ సీరియల్ నంబర్-01, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యర్థి బల్మూరి వెంకట్ సీరియల్ నంబర్-11, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థి బంద కిషోర్ సీరియల్ నెంబర్-43, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష అభ్యర్థి బొంకూరి అవినాస్ సీరియల్ నెంబర్-02, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అభ్యర్థి నూకల కమల్ సీరియల్ నెంబర-06, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సీరియల్ నెంబర్-03లను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, రవీందర్, నరేష్, రాజబాబు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది - ఎమ్మెల్యే రేవూరి

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



ఓపెన్స్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా శనివారం రోజు హనుమకొండ భవానినగర్‌లోని తన నివాసంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దృక్పథంతో మధ్యలో చదువు మానేసిన వారందరు వారి యొక్క విద్యార్హతలు పెంపొందించుకొనుటకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు సెలవు దినాలలో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ పదిలో లోపు అడ్మీషన్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డీలాక్స్ మహిళా ప్రయాణికులలకు బహుమతుల ప్రధానం

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఆర్టీసి డీలాక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లీక్కీడ్రా ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. శనివారం హన్మకొండ బస్టాండ్‌లో డిలాక్స్ బస్సుల మహిళా ప్రయాణికుల లక్కీడ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రాతీసి విజేతలను ప్రకటించి మాట్లాడుతూ డిలాక్స్ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతి 15రోజులకు ఒకసారి ఈ గిఫ్ట్‌స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసిని మరింతగా ఆధరించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన కోరారు. లక్కీడ్రా ద్వారా ముగ్గురు డీలాక్స్ మహిళా ప్రయాణికులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బస్టాండ్ ఏఎంటి ఎ.స్వామి, హనుమకొండ డిపో మెకానికల్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొని బహుమతులను కాసం పుల్లయ్య క్లాత్ స్టోర్స్ వాళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు.

# వైద్యురాలిపై హత్యాచార ఘటన హేయమైన చర్య

## -మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- సుబేదారి:

వైద్యురాలిపై హత్యాచా ఘటన హేయమైన చర్య అని మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం మడికొండ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి దేశ వ్యాప్తంగా ఉన్న వైద్యుల నిరసనలు, దీక్షలకు మద్దతు ప్రకటించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కొలకత్తాలోని అర్‌జికార్ వైద్య కళాశాల, ఆస్పత్రి జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన బాదాకరమన్నారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని వైద్యులపై దాడులు చేసిని వారిపై కఠినంగా శిక్షించే చట్టాలను తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధికారెడ్డి, బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, రాజునాయక్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేష్, సోరిక రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా సంఘటనపై నిరసనల వెల్లువ

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



కలకత్తాలోని ఆర్‌బిఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజిలో ఇటీవల పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని అతి క్రూరంగా హించి అత్యాచారం చేసి, హత్య చేసిన నింధితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం హను మకొండ పట్టణంలో భారత జాతీయ మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బంచాల రమ అధ్యక్షతన కాళోజి విగ్రహం దగ్గర నిరసన నిర్వహించారు. వెంటనే వైద్య విద్యార్థిని అత్యాచారం చేసిన హత్య చేసిన దుండగుల్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన, టి.మమత, బి.అనిత, వీరలక్ష్మి, భూక్య స్వరూప, కనకలోఇ్మ, గట్టమ్మ, సుజాత, మంద రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

**-సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో....**




వైద్య విద్యార్థినిపై అత్యాచారానికి ఒడిగట్టి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ప్రశాకర్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లేకార్డులు, సిపిఎం జెండాలను చూతబూని నిరసన వ్యక్తం చేశారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలి వైద్యులకు తగిన రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, గుమ్మడి రాజుల రాములు, జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, ఓరుగంటి సాంబయ్య, కంచెర్ల కుమార్, వల్లెపు రాజు, రాజేందర్, జంపాల రమేషన, పద్మ, సూర్యనారాయణ, అశోక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:



ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ అన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడంతో పాటు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, జయంతి రోజున సెలువు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధనక్షులు నారగోని కుమారస్వామిగౌడ్, రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్గఔడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద వెంకన్నగౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దూలం రాజేందర్‌గౌడ్, దూలం పరమేష్‌గౌడ్, కోటగిరి శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, బుర్ర శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దళిత సంఘ నాయకులు

పర్వతగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు సంధ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె దశదిన రోజు సందర్భంగా దళిత సంఘ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసుకుమార్, పర్వతగిరి మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్ తాటికాయల నర్సయ్య, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# వైద్యురాలిపై హత్యాచార ఘటన హేయం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం.

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



పశ్చిమ బెంగాల్ రాజధాని కొలకత్తాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల, ఆస్పత్రి జూనియర్ వైద్యురాలపై హత్యాచార ఘటన బాధాకరమని ఇలాంటి అమానుష ఘటనలు జరగకుండా కేంద్రం పకబ్బందీ చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. పశ్చిమ బెంగాల్లో డాక్టర్ పై జరిగిన అమానుష ఘటనకు నిరసనగా హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాస్యం మాట్లాడారు. కార్పొరేటర్లు రాధికారెడ్డి, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, రాజు నాయక్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేష్, జోరిక రమేష్, నాయకులు పులి రజనీకాంత్, నరేడ్ల శ్రీధర్, రఘు, గబ్బెట శ్రీనివాస్, బుద్దె వెంకన్న, రమేష్, రామ్మూర్తి, గండు అశోక్ యాదవ్, విద్యార్థి నాయకులు వీరస్వామి, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీతో వైద్య సిబ్బంది నిరసన

భీమదేవరపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :



మాజీ ప్రధాని పివి స్వగ్రామంలో వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీతో నిరసన తెలిపారు. శనివారం రోజున వంగర పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కొలకత్తా ఆర్జీఆర్ వైద్య కళాశాలలో పీజీ వైద్య విద్యార్థి మోహితపై జరిగిన అత్యాచారం హత్య తెలంగాణ ప్రజా వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నల్ల బ్యాడ్జీతో నిరసన తెలుపుతున్నామని దుర్ఘటన నిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం జరగకుండా ఉన్మాదులపై ఉక్కుపాదం మోపి కఠిన చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా ఏమేమో ఆశాలు పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ భవన్లో రక్తరక్షాబంధన్ వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎజ్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు కలెక్టరేట్లోని టీఎన్జీవోస్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సోదరీమణులకు ఉద్యోగులకు, ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ జిల్లా టీఎజ్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రక్షాబంధన్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతున్నామని మహిళా ఉద్యోగులు మమ్మల్ని సోదరులుగా భావించి రాఖీ కట్టడం చాలా ఆనందాన్ని కలిగిస్తున్నదని అనునిత్యం వారికి అందుబాటులో ఉంటూ సోదరులుగా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అద్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్రసంఘం నాయకులు శ్యాంసుందర్, మొయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజ్యలక్ష్మి, శ్రీలత, పావని, జయంతి, శ్రీవాణి, రజిత, రాజమౌళి, సురేష్, మల్లేషం, రమేష్, రాజేశ్వర్, సుధాకర్, కల్పన, మాధవి, విజయలక్ష్మి, సరస్వతి, సుష్మా, మమలత, రామ్‌ప్రసాద్, రాజేషన, ఖన్నా, అనుప్ తదితరులు పాల్గొని సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేసా గ్రామ కమిటీలు భాధ్యతగా పని చేయాలి

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాతవార్త*



పేసా గ్రామ కమిటీలు భాధ్యతగా పనిచేయాలని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు పూనెం సందీప్ అన్నారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ రాజ్ ఎక్స టేన్షన్ షెడ్యూల్డ్ ఆక్ట్ పేసా భారత దేశం లోని 5వ షెడ్యూల్ట్ ప్రాంతాలలో నివసించే ఆదిమ తెగల ప్రజల కోసం సంప్రదాయ పేసా గ్రామ సభల ద్వారా స్వయం పాలనను నిర్ధరించడానికి భారత ప్రభుత్వం రూపోందించిన చట్టం పేసా గ్రామ కమిటీలు భాధ్యతగా పని చేయాలని, 1996 సంవత్సరంలో దిలీప్ సింగ్ భూరియా కమిటీ నివేదిక ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలకు పేసా చట్టం తీసుకు వచ్చి కేంద్ర ప్రభుత్వం 1998 సంవత్సరంలో రూల్స్ ప్లేమ్ చేస్తే 2011 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు తయారు చేసి ఐటిడిఏ లకు పేసా గ్రామ కమిటీలు నిర్వహించి వారి అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం చెప్పుతుంటే గ్రామాలలో ఉన్న పేసా గ్రామ కమిటీలు బాద్యులు అభివృద్ధి దిశగా అడుగులు వేయకుండా పేసా గ్రామ సభ తీర్మానాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు మల్లెల సారయ్య, దనసరి రాజేష్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగారావు, వజ్జ రవి, ఈసం రంగారావు, యాకయ్య, పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల భవనాలు త్వరగా పూర్తిచేయాలి : పిఓ చిత్రమిశ్ర

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాతవార్త*



మండలంలోని పోగుళ్ళపల్లి గ్రామంలోని ఏకలవ్య నూతన భవనాల నిర్మాణ పనులను ఐటీడిఏ పిఓ చిత్రమిశ్ర శినివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల ను పరిశీలించారు. విధ్యార్థులకు తరగతి గదులు లేకపోవడంతో విద్యను అందించలేక పోతున్నామని పిఓకు ఉపాధ్యాయులు విన్నవించుకున్నారు. దీతో పోగుళ్ళ పల్లిలో ఏకలవ్య పాఠశాల పనులు పరిశీలించి ఉన్నత అధికారులతో మాట్లాడి త్వరిత గతిన భవనాలు పూర్తిచేసి విద్యార్థులు ఇందులో చేరే విధంగా చూడాలాని అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ పాఠశాలలో ఉన్న భవనాన్ని కొన్ని రోజులు ఏకలవ్య విద్యార్థులకు ఇవ్వామని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ రవి, చంద్రమౌలి తదితరులు వున్నారు.

## కొత్తగూడ బంద్ ప్రశాంతం

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాతవార్త*



బంగ్లాదేశ్ లో హిందూవులపై మరియు హిందూ దేవాలయాలపై జరుగు తున్న దాడులను ఖండిస్తూ బిజేపి, ఏబీవిపీ, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, హిందూ ఐక్యవేదిక జరిగిన బంద్ లో వర్తక వ్యాపార సంస్థలు మరియు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాలించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిందర్, దుర్గాప్రసాద్, చంద్రదీప్, నితిన్, మధు, ప్రవీణ్, పరుశురామ్, రవి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా అత్యాచారం చేసిన నింధితు లను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయ కులు, భూక్య జంపన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యురాలిపై కొంతమంది దుండగులు అత్యాచారం చేశారని, వారిని పోలీసులు గుర్తించి ఉరిశిక్ష విధించాలని, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని ఆయన కోరారు. మహిళలపై రోజు రోజుకు అత్యాచారాలు కొనసాగుతున్నాయని, వీటిని అరికట్టాలని ఆయన ఆవేదన చెందారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వాలు ఏం పట్టనట్టు ఉంటున్నాయని ఆయన తెలిపారు. మహిళలపై దాడులు జరిగితే శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షులు పింగిలి నాగరాజు

**ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ అధ్యక్షతన శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం ప్రభుత్వం పాఠశాలలను ఏర్పాటు చేసి అన్ని ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు బోధన చేస్తారని ఆయన పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు విధిగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఓ చైర్మన్ కవిత, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సుధాకర్, సాంబయ్య, శ్రీనివాస్, పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నేరస్తులను కఠినంగా శిక్షించాలి

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాతవార్త*



కోల్కత్త లోని ఆర్జీ కర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని ఆగస్టు 9వ తేదిన అత్యంత దారుణంగా హింసించి. అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ డిమాండ్ చశారు. 15న జరిగిన మూకదాడికని ఖండిస్తూ ఆగస్టు 17 వైద్య సేవలు నిలిపివేయాలని ఐఎంఏ ఇచ్చిన పిలుపుకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈకార్య క్రమంలో శ్రీశైలం, దేవులపల్లి మంగన్న, నారాయణ రెడ్డి, వెంకన్న, రమేష్‌లు పాల్గొన్నారు.




## భూపాల్ నగర్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే

**ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని భూపాల్ నగర్ గ్రామంలో కులవివక్షత పోరాట సమితి సంఘం నాయకుడు జన్ను దేవెందర్ ఆధ్వర్యంలో ఎంపీఓ రావడం జరిగింది. భూపాల్ నగర్ గ్రామంలో పలు సమస్యల కోసం రావడం జరిగింది. సమస్యలు సర్వేలో భాగంగా రోడ్లు బాగా లేకపోవడం మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం మరియు వీధిలైట్లు లేకపోవడం మరియు రోడ్లపై చెత్త చెదారం నిలవడం మరియు డాక్టర్ శ్రీనివాస్ కుమార్ ఇంటి వరకు సిసి రోడ్డుపై వర్షపు నీరు నిలువడం జరిగింది. సమస్యలను చూసిన ఎంపీఓ రహీం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే సమస్యలు పరిష్కంచేలా చర్యలు తీసుకోవాలని స్తానిక సిబ్బందిని ఆయన ఆదేశించారు. గ్రామ సమస్యలను ఎంపీఓ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించినందుకు కేవిపిఎస్ జిల్లా నాయకులు జన్ను దేవెందర్ ఎంపీఓ రహీంకు కృతజ్ఞతలు తెలిపారు.



## బిజెవైఎం ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి పత్రం

*ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :*



ములుగు పట్టణ కేంద్రంలో జాతీయ జెండా ఏర్పాటు చేయాలని కోరుతూ బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ములుగు ఎస్పీ డా. శబరీష్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయంచు నాగరాజు మాట్లాడుతూ ములుగు పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లేదా బస్‌స్టాండ్ సమీపంలో అతిపెద్ద జాతీయ జెండాను ఎప్పుడు ఉండే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని దీని ద్వారా దేశభక్తి అలవార్చుకుంటారని, ప్రతి రోజు ఉదయం కూడా దేశ భక్తి గీతంను ప్రతి పౌరుడు ఆలపించే విధంగా ప్రయత్నం చేయడం ద్వారా ప్రతి భారతీయుడిలో దేశ భక్తి పెరుగుతుందని, రాబోయే రోజుల్లో దేశానికి రక్షణగా ఉంటూ సన్మార్గంలో నడుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మేగురు కృష్ణమూర్తి, రెడ్డి రంజిత్, దుగ్గినేని భాను, జిల్లా కార్యదర్శి ఇనుముల మహేష్, అధికార ప్రతినిధి చాతరాజు విక్రాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవాంత్, కోశాధికారి కుక్కల పవన్ కళ్యాణ్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్

*చింతపల్లి,17ఆగష్టు,ప్రభాతవార్త:*

ఎస్‌జిఎఫ్ చింతపల్లి మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్‌లు ఈ నెల 23,24 తేదీలలో జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి పాఠశాలలో నిర్వహించ నున్నట్లు ఎంఈవో గురువారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌జిఎఫ్ నియమ నిబంధనల ప్రకారం అండర్ 14 ,అండర్ 17 విభాగాలలో క్రీడలు నిర్వహించ నున్నట్లు కబడ్డి విభాగంలో బరువు అండర్ 14 బాలికలు 48కెజిలు, బాలురు 51కెజిలు, అండర్ 17 విభాగంలో బాల బాలికలకు 55కెజిల బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. క్రీడలలో పాల్గొని విద్యార్థులను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఆయా పాఠశాలల అర్హత గల విద్యార్థులను 23వ తేదీన రిపోర్టు చేయాలని, ఎంపికైన విద్యార్థులను క్రీడలకు తీసుకెళ్లే ఉపాధ్యాయులు ఒక రోజు ముందే విద్యార్థుల సంఖ్య, డివిజన్ ఎఫ్‌జిఎఫ్ సెక్రటరీ సౌజన్య వాట్సప్ నెంబర్ 9948118825కి వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు.

# డీడీపై తక్షణమే చర్యలు చేపట్టాలి

**ఉపాధ్యాయుల బధిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి**

**ఆన్‌లైన్‌లో చూపించిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి**

**ములుగు జిల్లా యూటిఎఫ్ అధ్యక్షులు సమ్మయ్య**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బధీలీలో పధోన్నతులు పారదర్శకంగా నిర్వహించకుండా, ఆన్‌లైన్‌లో చూపించిన ఖాళీలను భర్తీ చేయకపోవడంతో ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీనికి భాధ్యులైన ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్‌ను సెస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఉపాధ్యాయ పెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ బధిలీలు మరియు పధోన్నతులకు సంబంధించిన విషయంలో ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించలేదని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ చూపించకుండా కొన్ని కాళీలను మాత్రమే చూపిస్తూ ఆన్‌లైన్‌లో కొన్ని పోస్టులను బ్లాక్ చేశారని, దీంతో సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందని వారు అన్నారు. బాలికల పాఠశాలలో పని చేస్తున్న పురుష ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలు సర్వీస్ పూర్తి కాకపోయినా ఆ పోస్టులను క్లియర్ వైకెన్సీగా చూపించి ప్రస్తుతం పని చేస్తున్న బాలికల పాఠశాల నుండి మరొక బాలికల పాఠశాలలకు ఉపాధ్యాయులను బల వంతంగా బధిలీ చేశారని విమర్శించారు. స్కూల్ అసిస్టెంట్ పధోన్నతుల



విషయంలో సబ్జెక్టులవారిగా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ ఆన్‌లైన్‌లో చూపించారు. దీని ప్రకారం సీనియార్టి లిస్టులో ఉన్న అందరి ఉపాధ్యాయులు వెబ్ ఆ ప్షన్ ఇచ్చారుకానీ, ఆన్‌లైన్‌లో చూపించిన అన్ని పోస్టులకు పధోన్నతులు ఇవ్వకుండా కొన్ని పోస్టులకు మాత్రమే పధోన్నతులు ఇచ్చారని, ఉదాహరణకు ఎస్ఎ తెలుగులో 03 ఖాళీలు ఉండగా ఒక పోస్టుకు కూడా ప్రమెషన్ ఇవ్వలేని, అలాగే ఎస్ఎ (సాంఘీకశాస్త్రం లో 05 ఖాళీలు ఉండగా, రెండింటిని మాత్రమే చూపించారని ఇలా ప్రతి సబ్జెక్టులో అన్ని పోస్టులు కాకుండా కొన్నింటికి మాత్రమే పధోన్నతులు ఇచ్చారని విమర్శించారు. సంబంధిత అ ధికారిపై త క్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. చెంచయ్య, ఎం.వెంకట స్వామి మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉమ్మడి నల్గొండ జిల్లా ధర్మ టీచర్స్ యూనియన్ సన్నాహక సమావేశం

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ పి.మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25న జరిగే ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొనాలని, దశాబ్దాల నుంచి సమాజంలో ఏ వర్గాలు మనల్ని వివక్షతకు అణిచివేతకు గురి చేశాయో, తిరిగి మళ్లీ ఆ వర్గాల నాయకత్వం, ఆదిపత్యంలోనే ఉపాధ్యాయ సంఘాలు పాతకుపోతున్నాయని మహేష్ ఆరోపించరు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి, సాహు మహారాజ్, అంబేద్కర్ ఆలోచనల పునాదిగా ఏర్పడ్డ భారత రాజ్యాంగ సమానత్వ స్ఫూర్తితో ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ అడుగులు వేస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్, టీజీఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు రవి, ప్రభాకర్, సాగర్, శేఖర్, లక్ష్మణ్, శ్రీకాంత్, భరత్, రాజలత, బాలలింగమ్మ, దీప్తి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంరక్షణ కేంద్రాలకు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



బాలల సంక్షేమ సమితి కార్యాలయంలో సీడబ్ల్యూసీ చైర్మన్, మెంబర్స్ ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారరు. ఈ సందర్భంగా చైర్మన్ బండారు జయశ్రీ మాట్లాడుతూ.. బాలల సంరక్షణ కేంద్రాలలో దత్తతకు అర్హులైన పిల్లలకు తగిన కౌన్సెలింగ్ నిర్వహించుటకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సహకరించవలసిందిగా తెలిపారు. ప్రతి చైల్డ్‌కు కుటుంబం కలిగి ఉండడం వారి హక్కుగా భావించాలని, దత్తత ప్రక్రియ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లేశం, ఇస్తారీ, రుద్రమదేవి, బాలల పరిరక్షణ అధికారి సైదులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన ఇంజ మహేష్ మాదిగ

*రాజాపేట ప్రభాతవార్త:*

గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి, ఎస్సీ ఉపకులాల హక్కుల సాధన కోసం దండోరా(ఎమ్మార్పీఎస్) ఉద్యమా న్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి ఆత్మగౌరవ ఉద్యమాలు నిర్మించి, గుండె జబ్బులు దివ్యాంగుల వృద్ధుల వితంతు అనాథల కోసం అనేక మహనీయ పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది చిరకాల ఆకాంక్ష అయిన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు మంద కృష్ణ మాదిగ అని వర్గీకరణ సాధించి హైదరాబాద్ గడ్డపైన అడుగుపెట్టిన ఆయనను హైదరాబాద్‌లో డిడి కాలనీలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంఛార్జ్ ఇంజ మహేష్ మాదిగ శనివారం కలిసి శాలువా, పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొత్త ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేసన్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గడిపె నర్సయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలేటి శ్రీశైలం, శాగ రాములు, కిషన్, సత్తయ్య, బాల్ రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్ఐలను ఘనంగా సన్మానించిన యాదవ సంఘం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణ ఎస్సైలు కుమారస్వామి, డి.మల్లయ్యలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘ విద్యవంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, యాదవ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, ఉడుత నరసింహ యాదవ్, సింగనబోయిన మల్లేష్ యాదవ్, అవిశెట్టి రమేష్ యాదవ్, నరాల రాజు యాదవ్, తుమ్మేటి వెంకటేష్ యాదవ్, మేకల బాలు యాదవవ్, ఎర్రబోయిన రాజు యాదవ్, కడారి నరేష్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## క్రీడలతో శారీర దారుఢ్యం

**డిఎస్పీ రవీందర్**

**ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం**



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని ములుగు, జిల్లాని డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యమని డిఎస్పీ రవీందర్ అన్నారు. శనివారం, ములుగు జిల్లా ఎస్పీ శబరీస్ ఆదేశాల మేరకు గోవిందారావుపేట మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో వాలీబాల్ క్రీడల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.సి. మాట్లాడుతూ యువత చెడుదారులకి వెళ్లకుండా విద్యపై దృష్టి సారించాలని హితవు పలికారు. డ్రగ్స్ సప్లై చేసిన సేవించిన వారిపై కఠిన హితవు పలికారు. డ్రగ్స్ సప్లై చేసిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ వాడిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. డ్రగ్స్ పట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో తేడాలు గమనిస్తే వెంటనే వారితో మాట్లాడాలని సూచించారు. ఉన్నతమైన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ముందుకు సాగాలని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని శిఖరాలను అదిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పస్రా సిఐ గద్ద రవీందర్, ససర ఎస్సై అచ్చు కమలాకర్, రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రసాద్‌రావు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు ఆకుల యుగంధర్, సీడ్ దాత సందీప్, పాఠశాల హెచ్‌ఎం సోమిరెడ్డి, పీటీలు సురేందర్ ఆదినారాయణ, పోలీసు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పలు గ్రామాల నుంచి వచ్చిన ఔత్సాహిక యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి గొంది రాజేష్**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ వేసవిలో తీవ్రమైన ఎండలను లెక్కచేయక ఉపాధి హామీ పనులు చేసిన వారికి మూడు నెలలు గడిచిన ప్రభుత్వం ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే కేంద్రం నుండి నిధులు తక్కువగా వస్తున్నాయని ఆయన తెలుపుతూ వచ్చిన నిధులు నుండైనా పనికి తగ్గ వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వం డొల్లతనానికి నిదర్శనం అన్నారు. పనిచేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడం హాస్యాస్పదం అంటూ ఇపుడైనా ప్రభుత్వం స్పందిచి వెంటనే ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని లేని యెడల తెలంగాణా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు చేరుకుల శ్రావణ్, గొంది నవీన్, గొంది వంశీ తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపుల...'బెల్ట్' తేసేదెన్నడు..?

**-నిబంధనలకు పాతర....**

**-యథేచ్ఛగా విక్రయలు**

**-బెల్ట్ షాపుల నిర్మూలనపై పూర్తిగా విఫలమైన అబ్కారి శాఖ అధికారులు**

**-నిద్రావస్థలో అబ్యారీ శాఖ అధికారులు**

**-మద్యానికి చిద్రమవుతున్న కుటుంబాలు**

**-దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు**

పరకాల- ప్రభాతవార్త:

గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నా కనీసం కన్నెత్తి కూడా చేడని అబ్కారీ అధికారులు గ్రామ పంచాయతీలలో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. పరకాల డివిజన్ వ్యాప్తంగా ఆరు మండలాల్లో ప్రతి గ్రామంలో రెండుకు పైగా ఉన్నాయి. పటిష్టమైన అమలు మాత్రం కరువైంది. మధ్యానికి బానిసైన కొందరు సమయపాలన లేకుండా మద్యం సేవిస్తుండడంతో దీనితో ఆయా కుటుంబాలలో భార్యభర్తల మధ్య తరగాదాలు ఏర్పడుతున్నాయి.

**-నిద్రావస్థలో అబ్కారీ శాఖ అధికారులు....**

డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు పరకాల పట్టణ కేంద్రంలోనూ బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా అబ్కారీ శాఖ అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలో సుమారు 9కి పైగా వైన్ షాపులున్నాయి. కానీ ఆయా గ్రామంలో 2 లేదా అంతా కంటే ఎక్కువ బెల్టుషాపులు నిర్వహణ జరుగుతుందంటే ఆబ్కారీ శాఖ మద్యం దుకాణాల నిర్వాహకులకు మద్యం ఎంతటి ఒప్పందం ఉందో అర్థమవుతుంది. గ్రామాల్లో తెల్లారింది మొదలు అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. గ్రామాల్లోని బెల్టుషాపులు నిర్వాహకులు వైన్స్ యజమానులతో మాట్లాడుకొని కుమ్మక్కు అయ్యి ఎమార్పీ ధర కంటే ఒక్కో మద్యం సీసాపై 5 నుంచి 10 రూపాయలు ఎక్కువగా కొని గ్రామాల్లో మద్యం ప్రియుల నుండి ఒక్క సీసా నుండి 20 రూపాయల వరకు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైన్ షాపులలో దొరకని బ్రాండ్లు కూడా బెల్టు షాపులలో దొరుకుతున్నాయి. అంటే అర్థం చేసుకోవచ్చు. రోజంతా కాయకష్టం చేసి సంపాదించిన కూలీ డబ్బులు మద్యం కోసం ఖర్చు చేస్తున్నారు. దీంతో ఆయా కుటుంబాలలో తగాదాలకు దారి తీస్తుంది. మద్యం మత్తులో కుటుంబాలలో ఘర్షణలకు దారితీసి హత్యలు జరిగిన ఘటనలు కోకొల్లలు, విచ్చలవిడి మద్యం విక్రయాల వల్ల విద్యార్థులు సైతం చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. బెల్ట్ షాపులపై దృష్టి సారించాలని ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులు వేడుకుంటున్నారు.

## శాదర విద్యాలయంలో రక్షాబంధన్

పరకాల, ఆగస్టు 17, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని శారద విద్యాలయ ఉన్నత పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రేమానురాగాలు పెంపొందంచడానికి గాను రక్షాబంధన్ ఉపయోగపడుతుందన్నారు. అన్నా, చెల్లెలు అనుబంధం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**-బాలికల పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు....**

పరకాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాఖీ పౌర్ణమి పండుగ విశిష్టత గురించి తెలియజేసి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని ప్రజలదరిలో సోదర సోదరీభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పండుగ నిర్వహిస్తున్నామని నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు....**

ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఆర్‌డిజి స్కూల్ చైతన్య మోడల్ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు అన్న చెల్లెల్లు కలిసి ఉంటూ ఒకరి కష్టం వస్తే ఒకరు తోడు నిలవాలని, ఆడపిల్లను రక్షించుకునే బాధ్య అందరిపై ఉందన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తూ వారికి ఒక సైన్యంలో నిలవాలని నిస్సహాయ పరిస్థితిలో వారికి సహాయం అందిస్తూ వారిని ఆదుకొని ఎల్లప్పుడు తోడుండాలని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అన్యాయాలను గుర్తిస్తూ ఆడవారి రక్షణ పట్ల మన వంతు కృషి మనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకిల సాయితేజ, పట్టణ కార్యదర్శి అరవింద, యశ్వంత్, శివ, సిద్దు, నితిన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోసే డాక్టర్ల ప్రాణాలు తీయకండి

పరకాల, ఆగస్టు 17, ప్రభాతవార్త



ప్రాణాలు పోసే డాక్టర్ల ప్రాణాలను తీయవద్దని పరకాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కోరారు. కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి వ్యతిరేకంగా పరకాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పని చేస్తున్న వైద్యులకు వైద్య సిబ్బంది ప్రాణాలకు రక్షణ లేకపోవడం సిగ్గుచేటన్నారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్యం చేయడం చూస్తే వైద్యులు ప్రాణాలకు ఎక్కడ రక్షణ ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వ సిబ్బంది సిటింగ్ జడ్జి లేదా సీబీఐతో సమగ్ర దర్యాప్తు చేసి నింధితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాణాలు రక్షణ మాబాధ్యత- మారక్షణ ప్రభుత్వ బాధ్యత, నిందితులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## అమెరికాలో రాజేష్ మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

పరకాల, ఆగస్టు 17, ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరుకు చెందిన ఏరుకొండ రాజేష్ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి మూడు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తీవ్ర ద్రిగ్భాంతికి గురై వెంటనే రాజేషన కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబాన్ని ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని వారి కుటుంబ సభ్యులను ఆయన కోరారు. అనంతరం వెంటనే హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఫోన్లో మాట్లాడి రాజేషన మృతదేహాన్ని స్వగ్రామానికి త్వరితగతిన తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరినట్లు అలాగే తాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రాజేషన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. ఉన్నత చదువులు మంచి ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లిన రాజేషన విగత జీవిగా తిరిగి రావడం బాధాకరమని వారి కుటుంబంలో తీరని. విషాదం నెలకొంటోందని కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

## అర్హులకు పోడుపట్టాలు అందిస్తాం

**-రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

మహబూబాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త



అర్హులైన వారందరికి పోడు పట్టాలు అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లోని సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల కలెక్టర్‌లతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్ఓఎఫ్ఆర్ చట్టం జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు తదితర వివరాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13డిసెంబర్ 2005నాటికి సాగుచేస్తున్న గిరిజనులు, 13డిసెంబర్ 2005నాటికి మూడు తరాల పాటు సాగు చేసిన గిరిజనేతరులు పోడు భూముల పట్టాలకు అర్హులని పెర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆమోదించిన ఆర్ఎఫ్ఆర్ ధరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గత నుండి సాగు చేసుకుంటున్న అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలులేదని అటవీభూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్కడా కూడా నూతన ఆక్రమణలు జరుగడానికి వీలులేదని స్పష్టం చేశారు.

**-రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ్య(సీతక్క)**

మాట్లాడుతూ గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పనిచేయాలన్నారు. కొత్తగా అడవులు నరికివేయకుండా అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పోడుభూముల పట్టా ధరకాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం అర్హులందరికి పట్టాలు అందజేయాలన్నారు. అటవీభూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసి ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోడ్డు సౌకర్యం, త్రాగునీరు, ఆసుపత్రుల వంటి మౌలిక వసతుల కల్పనకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. కాగా హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఫారెస్ట్ అధికారి బత్తుల విశాల్, అధనపు కలెక్టర్ డేవిడ్, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బయ్యక్కపేట విద్యార్థిని పట్టించుకోని కర్లపల్లి హైస్కూల్ నిర్వాహకులు ...!

**ఐటిడిఏ పీవో దృష్టి సారించాలని గిరిజన సంఘాల డిమాండ్**

మేడారం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



గిరిజన హైస్కూల్‌లో చదువుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూటై బయ్యక్కపేట విద్యార్థి అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యంకోసం ములుగు ఆస్పత్రిలో అడ్మిట్ అయిన విద్యార్థిని హైస్కూల్ నిర్వాహకులు పట్టి పట్టనట్లుగా చూసి వెళ్లారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెరుగైన వైద్యం చేయించమని అడిగితే తమకేమీ తెలియదని చెబుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సరైన వైద్యం అందకపోవడంతో తమ కుమారుడిని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికీ మంచంలో ఉన్నాడని , ఎడమ చేతికి అయిన గాయం తగ్గలేదని, చేతిలో డబ్బులు లేక ఘోషపడుతున్నామని బోరున విలపించారు. నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న ఆశ్రమ హైస్కూల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాల నాయకులు ఐటిడిఏ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కరెంట్ షాక్ తగిలిన ఆ విద్యార్థి భవిష్యత్ నష్టపోయేనా అని ప్రశ్నిస్తున్నారు. ఐటిడిఏ పీవో స్పందించి బయ్యక్కపేట విద్యార్థిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గిరిజన హైస్కూళ్లలో ఈ సంఘటన వలె మరే స్కూల్ లో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కర్లపల్లి హైస్కూల్‌లో ఇప్పటికీ కరెంటు తీగలు కిందకు వ్రేలాడుతూ అదే విధంగా ఉండటం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అద్దం పడుతుందని ఆరోపిస్తున్నారు. ఐటిడిఏ అధికారులు ఇప్పటికి ఆ హైస్కూల్‌ను సందర్శించకపోవడం, జరిగిన సంఘటనపై విచారించక పోవడం దారుణమని ఆరోపణలు వసున్తన్నాయి. ఈ రోజు ఈహైస్కూల్‌లో జరిగింది. ఆ తరువాత మరో హైస్కూల్‌లో జరుగుతుంది. విద్యార్థుల జీవితాలతో పైస్కూల్ నిర్వాహకులు చలగాటం ఆడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# అభివృద్ధి పనులలో వేగం పెంచండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఇంజనీరింగ్ అధికారులతో

### మేయర్ సమీక్ష



**పోచమ్మమైదాన్, కార్పోరేషన్, ప్రభాతవార్త :**
బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల కింద చేపట్టి కొనసాగతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మేయర్ సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి కోసం వివిధ పథకాల కింద చేపట్టిన పనులలో కొన్ని అభివృద్ధి పనులు పూర్తయినప్పటికిని కొన్ని పనులు కొనసాగుతున్నాయని అట్టి పనులలో వేగం పెంచి పూర్తి చేయాలని ఈ సందర్భంగా మేయర్ సూచించారు. ఇన్‌చార్జీ ఎస్.ఈ. రాజయ్య, డి.ఈ.లు రంగారావు, రాజ్ కుమార్, కృష్ణమూర్తి, ఏఈలు హరికుమార్,మోజామిల్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ విద్యార్థిని మృతికి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ

### జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప

### దోషులను కఠినంగా శిక్షించాలి.

**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**



పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి మెడికల్ విద్యార్థిని అత్యాచారానికి గురై మరణించడం పట్ల వరంగల్ జిల్లా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ శనివారం నిరసనగా కోవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఘటన కేసులో ముఖ్యమైన అంశాలపై ఆమె ప్రస్తావించారు.

1) సంఘటన జరిగిన సమయంలో సిసి కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నాయి.

2) మెడికల్ నివేదికలో గ్రూపు అత్యాచారం అనిరావడం జరిగింది కాని మమత ప్రభుత్వం ఒకే ఒక్క వ్యక్తిపై కేసు నమోదుచేసి అతను తాగుబోతు అని నివేదికలో పేర్కొనడం జరిగింది.

3) కాలేజీ ప్రిన్సిపాల్‌పై కూడా గతంలో 7, 8 వ్యక్తిగత ఆరోపణలు ఉన్నాయి. (విద్యార్థినిలను వేధించారు అని) ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మహిళా సంఘాల నాయకులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహిళా భాగస్వామ్యం పెరిగింది

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయ పరిపాలనలో మహిళా భాగస్వామ్యం పెరిగిందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిదానయలయ బోధనేతర మహిళా ఉద్యోగినిల ముందస్తు రక్షాబంధన్ పండుగలో పాల్గొని ఉద్యోగినిలనుద్దేశించి ప్రసంగించారు. వైస్‌చాన్సలర్ ఇన్‌చార్జి కరుణ వాకటి ఐఏఎస్ అనుమతులు, ఆదేశాల సూచనల మేరకు విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగిని డిమాండ్‌లు, అవసరాలు పూర్తి చేస్తాంఅన్నారు. అన్ని క్యాడర్‌లలో మహిళా ప్రాతినిథ్యం 33శాతం ఉండే విధంగా చూస్తాం అన్నారు. పెండింగ్‌లో ఉన్న మహిళా ఉద్యోగినిల డిమాండ్‌లను దశల వారీగా పరిశీలిస్తామన్నారు. యూనివర్సిటీ వర్క్‌ఫోర్సులో మహిళా ఉద్యోగినిల సంఖ్యపెరిగిందన్నారు. నైపుణ్యాలు గల మహిళా ఉద్యోగినిల సంఖ్యకూడా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, పద్మావతి, బి.కృష్ణవేణి, హసినాబేగం, మల్లికాంబ, రమ, కల్పన, జ్యోతి, దేవమ్మ, రజని, కవిత, విజయలక్ష్మీతోపాటు మహిళా ఉద్యోగినిలు పాల్గొన్నారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డికి రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు.



## బండ రమేష్‌కు నివాళులర్పించిన తీన్మార్ మల్లన్న

**రాయపర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ రమేష్ అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హుజురాబాద్‌కు వెళ్లి రమేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేలు ఆర్థికసాయం అందచేశారు. అంతిమ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాడిపల్లి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మిత్రుని కుటుంబానికి పలువురు చేయూత అందించారు. చెన్నారావుపేటలోని హైస్కూల్లో 1994-95వ సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పాపయ్యపేట గ్రామానికి చెందిన బాకీ సుధాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి స్నేహితులందరికి కలిసి 25000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎర్ర రవీందర్, మన్నెం వీరేందర్‌రెడ్డి, కత్తి కుమారస్వామి, అనుముల సుధాకర్, పాలకుర్తి వెంకటేశ్వర్లు, పెండ్యాల యాదగిరి, చింతకాయల మహేందర్, ఖాజా పాషా, ముత్యం లక్ష్మణ్, తోట రవి, గొడిశాల విజేందర్, గూడ రవీందర్, ఎండి రఫీ, ఉస్మాన్‌పాషా, లక్కిడి కొమురయ్య, గోపు కరుణాకర్‌రెడ్డి, నాంపల్లి కుమార్, చెలుకలపల్లి నరసింహస్వామి, రాకమ్ కరుణాకర్, కరెడ్ల రాజు, అన్న మహేష్, బొజ్జ పద్మ, వలస సుజాత, ఎండి యాకుబ్ పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**
గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టుచేసినట్లు ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్లో వివరాలు వెల్లడించారు. దంచనాల నితిన్ (20) అలియాస్ కన్నయ్య, తండ్రి రాజు ఏసి రెడ్డి కాలనీ శివనగర్ వరంగల్ అను అతను 2018-2019లో ఇంటర్ మొదటి సంవత్సరం వరంగల్ ఎస్‌వివిఎస్‌రోడ్ ఏవివి కాలేజిలో చదువుకొని మధ్యలో మానేశాడు. అతని తండ్రి 2017 సంవత్సరంలో చనిపోగా అప్పటినుండి బయట చిన్న చిన్న కూలి పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ జులాయిగా తిరిగేవాడు. తర్వాత అతనికి ఇతర స్నేహితుల ద్వారా గంజాయి తాగటం అలవాటు అయ్యింది. అప్పటి నుండి గంజాయి తాగుతూ జులాయిగా ఫ్రెండ్స్‌తో తిరిగేవాడు తర్వాత జల్సాలు చేయడానికి ఇంట్లో అవసరాలకి డబ్బులు లేకపోయేసరికి గంజాయిని అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకున్నాడు. పథకం ప్రకారం గత నాలుగు నెలల నుండి భద్రాచలంలోని ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుక్కొనివచ్చి ఇక్కడ చిన్న చిన్న పొట్లాలు తయారుచేసి, రైల్వేస్టేషన్, బస్టాండ్లలో గంజాయి తాగేవారికి ఎక్కువ ధరకు అమ్ముతూ డబ్బులు సంపాదించే వాడు. అదే క్రమంలో తోట శివనాగ వారం రోజుల క్రింత ఇదే కేసులో అరెస్టు అయిన వ్యక్తి దగ్గర గంజాయి కొనుక్కొని తను కూడా వేరే వాళ్లకు అమ్ముతూ సులభంగా డబ్బులు సంపాదించేవాడని సుమారు పదిరోజుల క్రితం తోట శివనాగ తనకు కిలో గంజాయి కావాలని అడగగా, తను భద్రాచలం వెళ్లి ఓ గుర్తు తెలియని వ్యక్తి దగ్గర కొనుక్కొని వచ్చి అతనికి ఇంటి దగ్గర సుమారు కిలో గంజాయి ఇవ్వగా అతను తనకు 5000 రూపాయలు ఇచ్చినాడని అట్టి డబ్బులను అతను తన అవసరాలకు జల్సాలకి వాడుకున్నాడు. అయితే తన వద్ద గంజాయి కొన్న తోట శివనాగ సుమారు వారం రోజుల క్రితం వెంకటరమణ జంక్షన్ వద్ద తన దగ్గర కొన్న గంజాయిని అమ్మటానికి తీసుకెళ్తుండగా పట్టుబడినాడని తెలిసి అప్పటి నుంచి తను తప్పించుకొని తిరుగుతూ ఈ రోజు ఇంటికి రాగా ఇంతేజార్గంగజ్ పోలీస్‌లు వచ్చి పట్టుకొని రిమాండ్‌కి తరలించామని తెలిపారు. ఎవరైనా గంజాయి కోనిన, అమ్మిన తన వద్ద ఉంచుకున్న, సరఫరా చేసిన మరియు గంజాయి తాగేవారిపై కూడా కేసులు నమోదు చేసి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఇన్స్‌పెక్టర్ హెచ్చరించారు.

## శ్రీమహాత్మా హైస్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**రాయపర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
రాయపర్తి మండలకేంద్రంలోని శ్రీమహాత్మా హైస్కూల్‌లో తెలంగాణలో జరిగే పండుగల మీద మంచి ఆలోచనల ధృక్పథంతో పిల్లల్లో ఆధ్యాత్మిక శక్తి సృజనాత్మక శక్తి ఇనుమడింప చేసేందుకు గాను పిల్లల్లో భక్తిశ్రద్ధలను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడుతాయని పాఠశాల యాజమాన్యం కృషిచేస్తుంది. విద్యార్థులకు మన సంస్కృతులు, పండుగల మీద అవగాహనకోసం గాను శనివారం బోనాల జాతరను పిల్లలకు వారసత్వంగా అందించాలని ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలతో, బోనాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుంట రమేష్, కుంట సరిత, ప్రధానోపాధ్యాయులు సరికొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు దయాకర్, ఐత రాజు, సరిత, అనిత, పద్మ, లావణ్య, షమీమ్, ఇతరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు

**- వైద్యులు సకాలంలో సేవలు అందించాలి**

**- వైద్యంలో నిర్లక్ష్యం తగదు**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*జనగామ టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :*

సీజనల్ వ్యాధుల నియంత్రణపట్ల ప్రభుత్వం ప్రధానంగా దృష్టిపెట్టిందని, వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. శనివారం సమీకృత జిల్లా అధకారుల భవన సముదాయ సమావేశం మందిరంలో సీజనల్ వ్యాధులు వైరల్‌జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వ్యాధులను నియంత్రించేందుకు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్వరాలతో ఏ ఒక్కరూ కూడా ప్రాణాలు కోల్పోరాదని వైద్యులు సకాలంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వసతిగృహాలు, పాఠశాలలు సందర్శించాలని, ప్రతీ విద్యార్థికి రక్తపరీక్షలు నిర్వహించి అందుకు తగినట్లుగా వైద్యాన్ని అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిపెట్టిందని, వైద్యులు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలన్నారు. అందుతు తగిన మైక్రోస్లైడ్స్ మందులు, అంబులెన్స్‌లు వంటివి ముందే సమకూర్చుకోవాలన్నారు. ప్రాథమిక వైద్యకేంద్రాలలో తప్పనిసరిగా రక్తపరీక్షల శాంపిల్స్ సేకరించాలని తెలియచేశారు. రిజిస్టర్లు నిర్వహించాలని, ప్రతీ కేసు వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ఆకస్మిక తనిఖీలు చేపడుతామని నిర్లక్ష్యం తగదన్నారు. అవసరమైతే అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో డాక్టర్లకు కూడా అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవానలి కలెక్టర్ సూచించారు. ప్రైవేటు ఆస్పత్రులలో కూడా జ్వరాలతో ఏ ఒక్కరూ మృతిచెందరాదన్నారు. వైద్యులు దేవుళ్లతో సమానమని, ఎంతో విలువైన ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయన్న సంగతి మర్చిపోరాదన్నారు. హాస్పటల్ వారీగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పాఠశాల విద్యార్థులకు దారేదీ...?!

**- రైల్వేస్టేషన్ ప్రాంతంలోని**

**ఎంపీపీఎస్ పాఠశాల ముందే చెత్తాచెదారం**

*జనగామ టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



ఓ వైపు స్వచ్ఛదనం పచ్చదనంతో పాఠశాలల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేస్తుండగా మరోవైపు పాఠశాల ముందే దారికి అడ్డంగా చెత్తా చెదారం వేసిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ఎంపీపీఎస్ (మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల) ముందునెలకొంది. ఒకపక్క విద్యార్థులు పాఠశాల ఆవరణలో ప్రార్థనలు... మరోవైపు పాఠశాలకు ఎదురుగా చెత్తకుప్ప. ప్రధాన రహదారిపై చెత్తనంత ఓ పాఠశాల ముందు వేసినా కూడా పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులుకానీ ఎవరూ కూడా పట్టించుకోకపోవడం విశేషం.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



మన్‌సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మన్‌సాన్‌పల్లి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన్‌సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి కొత్త పెన్షన్ ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్నాడని, వీధి దీపాలు ఏర్పాటు చేయమంటే దిక్కున్నచోట చెప్పుకో అంటున్నాడని ఆరోపించారు. అదేవిధంగా మరణ ధ్రువీకరణ (డెత్ సర్టిఫికెట్)కు కూడా డబ్బులు అడుగుతున్నాడని, ఇంటి నిర్మాణం అనుమతుల కోసం వెళ్లి డబ్బులు ఇస్తేనే అనుమతులు ఇస్తాను అంటున్నాడని ప్రజలు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో గీస సందీప్, బచ్చలి బాలవ్వ, గీస లక్ష్మి, సట్ట హంసవ్వ, వల్లెపు లక్ష్మి, కొమ్మరాజుల యాదవ్వ, పొన్నం బాలవ్వ, వల్లపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై జరిగిన ఘటనను నిరసిస్తూ ర్యాలీ

*పాలకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో కోల్‌కత్తాలో పీజీ వైద్యురాలుపై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మండల ఆర్‌ఎంపీ సంఘం, ప్రభుత్వ డాక్టర్లు, నర్సులు బహుజన సంఘం, సుధా హైస్కూల్, ప్రగతి విద్యాలయం, సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్యచేయడం దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి నిందతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిందితులకు కఠిన శిక్షపడేలా చూడాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, పూర్వ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, డా.అపర్ణ, ఏఈ రణధీర్‌రావు, క్లబ్ కార్యదర్శి డాక్టరన చిదురాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్, సీనియర్‌నాయకులు పన్నీరు సారంగపాని, శీలా చంద్రశేఖర్, దేవసాని కృపాకర్, సుదర్శన్, బహుజన సంఘం నాయకుడు గుమ్మడిరాజుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కలకత్తాలోని మెడికల్ కాలేజీ డ్యూటీ డాక్టర్‌పై అత్యాచారం హతయ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిందితులను వెంటనే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ డిమాండ్ చేశారు. శనివారం కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా డాక్టర్ కమలహాసన్ మాట్లాడుతూ వైద్యులపై ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత దారుణమని అన్నారు. వైద్యురాలిపై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు మెడకల్ కాలేజీల వద్ద భద్రతను పెంచి వైద్యులకు రక్షణ కల్పించాలని అన్నారు.

## పాడిగేదెల పశుపోషణ సంరక్షణపై అవగాహన

*పాలకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త*



పాలకుర్తి మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో మహిళా శక్తిలో భాగంగా పాడిగేదెలు కొనుగోలు చేసేవారికి డాక్టర్ అశోక్‌రెడ్డిచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశుపోషణ కొనుగోలు, సంరక్షణ మొదలు వాటిపై వీడియోలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరేందర్, సీసీలు వెంకట్, అనురాధ, వీఓఏలు గ్రామ సంఘం లీడర్లు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా మంచి పాడిగేదెలు కొనుగోలు చేసేవారికి ఉపయోగపడుతుందన్నారు. మొత్తం మండలంలో ఎనిమిది వందల లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరికి బ్యాంకు శ్రీనిధి సంఘాల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

## దొడ్డ శ్రీహరికి నివాళ్లర్పించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త*

పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ విజయ్‌కుమార్ తండ్రైన దొడ్డ శ్రీహరి మరణించడంతో పిసిసి సభ్యులు డోరన్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సొంటిరెడ్డిరంజిత్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



జిల్లాలోని పాఠశాలలు, వసతిగృహాలను స్వచ్ఛ పచ్ఛదనం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశ మందిరంలో వసతిగృహాల పర్యవేక్షణపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోకలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ పచ్ఛదనం కార్యక్రమాలను మరో నెలరోజులపాటు పొడిగించినందుకు పాఠశాలలో వసతిగృహాలలో చెత్తాచెదారం తొలగించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతిగృహాల్లో విద్యార్థులకు అందచేసే ఆహార పదార్థాల సరఫరా స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా భోజనశాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిక్షిస్తూ అవసరమైతే వైద్యచికిత్సలు అందించాలన్నారు. ప్రతీ విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డు నిర్వహణ చేపట్టాలని వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులచే నమోదు చేయించాలన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, డీఈవో కె.రాము, జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్, సంక్షేమశాఖల అధికారులు రవీందర్, దయానందరాణి, వార్డెన్లు పాల్గొన్నారు.

## పేయింటర్‌కు అండగా నిలిచిన పేయింటర్స్ యూనియన్

*దేవరుప్పుల, ఆగస్టు 17 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామంలో పేయింటింగ్ పనిచేసే కార్మికుడు పంగ యాకన్న తల్లి ఎల్లమ్మ మరణించగా శనివారం దేవరుప్పుల మండల పేయింటర్స్ యూనియన్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో పేయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉప్పుల సందీప్, ప్రచార కార్యదర్శి ఇక్కుర్తి సురేష్, సలహాదారరులు రాపాక పరశురాములు, దండు ప్రశాంత్ పాల్గొన్నారు.

# కలకత్తా ఘటనపై నర్సంపేటలో కదంతొక్కిన డాక్టర్లు

### -మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు

నర్సంపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని జీఆర్‌కర్ మెడికల్ వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు వైద్య సేవలు బందులో భాగంగా శనివారం నర్సంపేటలో ఐఎంఎ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ వైద్యాధికారులు, ప్రైవేటు డాక్టర్లు ఆందోళన నిర్వహించగా వీరికి పలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జయుడు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి డాక్టర్ భారతి, కోశాధికారి మనోజ్‌లాల్, డాక్టర్ మోహన్‌రావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, డాక్టర్



విద్యాసాగర్, డా.రామకృష్ణారెడ్డి, డా.సునీత, డా.రవికృష్ణ, డా.ప్రమోద్, డా.సుజాత, డా.హిమబిందులతో పాటు ఐసిడిఎస్ సిబ్బందితో పాటు పలు విద్యార్థి సంఘాలు గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

**చెన్నారావుపేటలో...:** చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఉద్యోగులు శనివారం మధ్యాహ్నం సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ హత్యాచారానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్యులకు సిబ్బందికి రక్షణ లేకుండా పోతుందని వైద్యాధికారిని డాక్టర్ సరోజ అన్నారు. డాక్టర్ మరణానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో భద్రయ్య, వైద్య సిబ్బంది ఎస్తేరు బెలుహ, సురేందర్, లింగమూర్తి, రాణి, తదితరులు ఉన్నారు.

**దుగ్గొండిలో...:** కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్‌ను దారుణంగా కొట్టి హత్య చేయడం సరికాదని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వైద్య సిబ్బంది శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డ్యూటీ చేస్తున్న డాక్టర్‌ను తీవ్రంగా కొట్టి హత్య చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజల ఆరోగ్యాలను చూసే వైద్యాధికారులపై దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే వారిపై దాడులు చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం

నర్సంపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



పట్టణంలోని శ్రీభూనీల లానమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానములో శనివారం ఉదయం 11గంటలకు స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి జరిగేటువంటి కళ్యాణాన్ని కనులారా దర్శించి స్వామి యొక్క కృపాకటాక్షాలు పొందారు. కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి జరిగేటువంటి కైంకర్యముల గురించి ఆలయ ప్రధాన అర్చకుడు సంపత్ ముడుంబై రామానుజచార్యులు వివరించి చెప్పడం జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం మహాఅన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, ఆలయ కమిటీ పెద్దలు వెంకెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేషన, సుధాకర్ తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్దకోర్పోల్ గ్రామంలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించారు. 110 మంది పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారులు పేర్కొన్నారు. అలాగే పలువురు నుండి రక్తపూత నమూనాలు తీసి పరీక్షించడం జరిగిందన్నారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ శిబిరంలో పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ సుధా, సూపర్వైజర్ రమాదేవి, ఏఎన్ఎం కరుణ, పంచాయతీ కార్యదర్శి ఉస్మాన్‌పాషా, ఆశ కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)

పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారని ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థుల మధ్య సోదరభావం పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, తద్వారా భావితరాలకు ఇది ఒక సందేశం అని తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థి విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పవన్‌కుమార్, రాధా, పూర్ణచందర్, రాజు, సోని, అజయ్, వీరన్న, శంకర్, కృష్ణ, హుస్సేన్‌లు పాల్గొని విద్యార్థులందరికి తమ ఆశీస్సులు అందజేశారు.



## సిద్దార్థలో ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కడుతూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లి హైస్కూల్‌లో....:** అలాగే మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఇంచార్జి హెచ్‌ఎం రాగి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా ధర్మజాగరణ సమితి సభ్యులు సంగెం శంకర్, విజయ్‌రెడ్డి, కరుణాకర్, మల్లేశం తదితరులు రక్షలు తెచ్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కట్టించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ చింతకింది సుజాత, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్ మాధవి, మొగిళి, జి.సుందర్, కే.మాధవి, వర్దెల్లి సతీష్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, రమాదేవి, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందితర తదితరులు పాల్గొన్నారు.

## 19న సంతోషిమాత జన్మదినోత్సవ వేడుక

నర్సంపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)

స్థానిక సర్వాపురం నర్సంపేట సంతోషిమాత దేవాలయంలో శ్రీక్రోధి నామ సంవత్సర శ్రావణ పౌర్ణమి/రాఖీ పౌర్ణమి సోమవారం రోజున సంతోషిమాత జన్మదినోత్సవం సందర్భంగా శ్రీగట్టు నారాయణాచార్యులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సర్వాపురం సంతోషిమాత సన్నిధిలో సంతోషిమామాత, హైగ్రీవ స్వామి వారి జన్మదినోత్సవ వేడుకలు పంచామృతాభిషేకం పుష్పార్చనలు, కుంకుమార్చనలు, హైగ్రీవ స్వామికి తులసితో, లక్ష్మీమాతకు కుంకుమతో అర్చనలు, వికాస తరంగిని శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ విష్ణుసహస్ర నామ పారాయనం చేయబడున్నట్లు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నల్లబెల్లి, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీ అధ్యక్షులు సిద్ద సంతోష్ అందజేశారు. బాధితులు భూమా చంద్రమౌళి 60వేలు, జేకే శ్రీకాంత్ 15000, బూజుగుంట్ల పూర్ణ 22500 రూపాయల చెక్కులను వారు అందజేశారు. అర్షనపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పోలుదాసరి రాము, ప్రధాన కార్యదర్శి బోళ్ల సర్వేశం, మాజీ సర్పంచ్ పొలుదాసరి భద్రయ్య, బోళ్ల సుదర్శన్, మోత్కూరి కుమారస్వామి, పొలుదాసరి రమేషన, పొలుదాసరి భద్రయ్య, బోళ్ల రవి, ములుగు సుభాష్, కాంగ్రెస్ నాయకులు, చెక్కుల లబ్దిదారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

నర్సంపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



మండలంలోని మాదన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శరద కుమారులు అజయ్- విజయ్‌ల ఉమ్మడి ఇల్లు శుక్రవారం మధ్యాహ్నం పూట కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న నిత్యవసరాలు గ్యాస్, బట్టలతో పాటు ఇల్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి అవి వారి కుటుంబాన్ని కాలి ఇల్లును మేపా టీజీ- మేపా తెలంగాణ(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర జిల్లా, డివిజన్ మేపా నాయకులతో కలిసి మాదన్నపేటలోని ఇల్లు కాలిన వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ పూర్తి స్తాయిలో అన్ని వస్తువులు కాలి బూడిద అయ్యాయని అన్ని కలిసిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆర్థికంగా ఆదుకోవాలని మెపా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతుందని అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు యావత్ ముదిరాజ్ జాతి వారి కుటుంబానికి అండగా ఉండాలని, మెపా ఎల్లవేళలా వారి కుటుంబానికి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరిముదిరాజ్, గ్రామ ముదిరాజ్ పెద్దలు దండు తిరుపతి, దండు రవి, దండు రమేష్, సతీష్, మారపాక నర్సయ్య,బీమగాని రాజమౌళి, సోమ రవి, వక్కల రాజు, ఆకుల యాదగిరి, మారపాక నరేష్, గొర్రె వెంకటమ్మలతో పాటు వారి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## రావికుంట చెరువు మత్తడి ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 17, (ప్రభాతవార్త)



మండలంలోని జల్లి గ్రామ శివారులోని రావికుంట చెరువు మత్తడిని ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘ నాయకులు కాట కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 110లో ఉన్న 23 ఎకరాల 15గుంటల భూమిని కొన్ని సంవత్సరాలు అక్రమంగా పట్టాలు చేసుకొని సాగు చేస్తున్నారన్నారు. గ్రామంలోని చెరువుపై వంద మంది రైతు, మత్స్యకార్మిక కుటుంబాలు ఆధారపడి ఉన్నారన్నారు. చెరువులో నీరు నిల్వ లేకుండా మత్తడిని ద్వంసం చేసి చెరువు శిఖంలో అక్రమంగా సాగు చేస్తున్న వారిపై రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

*టేకుమట్ల, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*

కలకత్తాలో వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలకత్తాలో ఒక పిజి చేసున్న జూనియర్ డాక్టర్ మౌమిత అనే అమ్మాయిని రేప్ చేసి చంపారు. ఆమెని ఎక్కడో ఉంటే చెయ్యలేదు. ఆమె వర్క్ ప్లేస్‌లోనే అత్యాచారం చేశారు. పిజి అంటేనే చాలా పని ఉంటుందని. ఒక్కోసారి కంటిన్యూగా 36 గంటలు డ్యూటీ కూడా ఉంటుంది. ఆమెను ఎంత దారుణంగా రేప్ చేసి చంపారో, పోస్టు మార్టం రిపదివితే తెలుస్తుంది. ఆమె రెండు కాళ్ళు 90 డిగ్రీలు అటు ఇటు లాగేసారు. ఈ పని చెయ్యటానికి కనీసం ఇద్దరు కావాలి. స్కల్ మీద చాలా ఫ్రాక్చర్స్ ఉన్నాయి. కళ్ళద్దాలు పగిలి. గాజు ముక్కలు కంట్లోకి వెళ్ళాయి.



అంటేనే అర్థం చేసుకోవచ్చు నిందితులు ఎంత కిరతకంగా ప్రవర్తించారు అనేది. పెల్విక్ బోన్ అంటే తుంటెముక విరిగిపోయింది. ఇది కామవాంఛ కోసం చేసినట్లు లేదు, అత్యంత దారుణంగా హింసిస్తూ, పాశవిక ఆనందాన్ని పొందుతూ చేసిన ఘాతుకం. రిపోర్టులో 150 గ్రామాల సెమెన్ (వీర్యం) ఉన్నట్లు నిర్ధారించారు. ఇది ఒక్కడి పని కాదు. ఖచ్చితంగా ఇంకొక ఇద్దరు ముగ్గురు ఉండే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు ఒక్కడే దొరికాడు. ఆ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజీనామా చేస్తే, మమతా బెనర్జీ ప్రభుత్వం అతనికి వెంటనే వేరే పోస్టింగ్ ఇచ్చింది. ఒక్కడినే పట్టుకోవటం వల్ల, కొంత మందిని సేవ్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పుడు ఒక్కసారిగా దేశం మొత్తం స్పందించింది. మీరు నేను కూడా మాట్లాడాలి, అరవాలి నీలదియాలి, లేని పక్షంలో మనందరం కూడా ఇలాంటి ఘోర హత్యకు మద్దతు తెలిపిన వారమే అవుతాము, అందుకే ఈ అత్యాచారాన్ని హత్యను దేశం మొత్తం ఏక కంఠంతో నిరసన తెలపల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కసరవేణి కుమార్, సాద శ్రీనివాస్, ఎఐఎస్ఎ నియోజకవర్గ ఇన్చార్జీ చెరుపల్లి విజయ్, కార్మిక సంఘం నాయకుడు ఆనందం, కుమార్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గాజర్ల అశోక్

*టేకుమట్ల, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*



టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టేకుమట్ల మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు శనివారం టేకుమట్ల, మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ టేకుమట్ల మండలం అధ్యక్షుడు బొడ్డు తిరుపతి తల్లి ఎల్లమ్మ సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి తిరుపతి మారపెల్లి వంశీ అంకుషాపూర్‌లో మేకల ఎల్లమ్మ, వివిధ కారణాలతో మృతి చెందగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని సంతాపం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మృతి చెందిన కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటారని వారు భరోసా కల్పించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ జిల్లా నాయకులు కత్తి సంపత్‌గౌడ్, కొయ్యల చిరంజీవి మండల కోశాధికారి శస్త్రాల కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, బొల్లెపల్లి శ్రీకాంత్, బొడ్డు సతీష్, మారపల్లి మల్లేష్, అల్లం ఒదెలు అల్లం సతీష్, రాయమల్లు మధునయ్య ఆనందం కుమార్ సమ్మయ్య సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## సోదర ప్రేమకు ప్రతీక రక్షాబంధన్..

**-శ్రీ సాయి వాణి విద్యానికేతన్‌లో**

**ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు**

*మల్హర్‌రావు, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ సంపత్ రావు మాట్లాడుతూ..సోదరీ సోదరుల అనుబంధానికిప్రేమకు నిదర్శనంగా రాఖీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని, విద్యార్థినీ విద్యార్థులు ఎల్లప్పుడు సోదర భావంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## మొగుళ్లపల్లికి నేనేం పాపం చేశాను..!

**-నా సేవలను ఎరుగని మొగుళ్లపల్లి మండల ప్రజలు**

**-రాష్ట్రమంతటా నాసేవలు..మొగుళ్లపల్లికి మాత్రం ఉండవు**

**-108అంబులెన్స్ ఆవేదన...**

**-పాలకులు పట్టించుకొని నాసర్వీసును ప్రారంభించండి**

*మొగుళ్లపల్లి, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ప్రజలకు నేనేం పాపం చేశానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మారుమూల ప్రాంతానికి చెందిన మొగుళ్లపల్లి మండలానికి నేటి వరకు నాసర్వీసును ప్రారంభించకపోవడంతో నాసేవలను మొగుళ్లపల్లి మండల ప్రజలు పొందలేకపోతున్నారని, పాలకులు పట్టించుకొని మొగుళ్లపల్లి మండలకేంద్రానికి నాసర్వీసును ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 108అంబులెన్స్ పాలకులకు విజ్ఞప్తి చేస్తుంది. ప్రజలకు ప్రమాదాలు సంభవించినప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించి వేలాది రూపాయల ఆర్థిక భారాన్ని మోయకుండా నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి మండలానికి 108అంబులెన్స్ వాహన సర్వీసులను ప్రారంభించారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు పరిపాలిస్తున్న పాలకులు మొగుళ్లపల్లి మండలానికి నన్ను కేటాయించకపోవడంతో ఇక్కడి ప్రజలు నాసర్వీస్ సేవలను వినియోగించుకోలేక పోతున్నారని, దీంతో ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించి వేలాది రూపాయల ఆర్థిక భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో..నేనున్నప్పటికీ మొగుళ్లపల్లి మండలానికి నన్ను కేటాయించకపోవడంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోవడం నన్ను కలచివేసిందని ఆఅంబులెన్స్ మొరపెట్టుకుంటుంది. ఇప్పటికైనా మండల ప్రజలకు 108అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చే విధంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**-మహాముత్తారం పిహెచ్‌సీలో వైద్య బృందం నిరసన**

*మహాముత్తారం, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*



డాక్టర్ మౌమిత దేబినాథ్ అనే వైద్య విద్యార్థినీ కలకత్తాలో అఘాయిత్యం చేసి హత్యచేసినందుకు నిరసనగా మహాముత్తారం పిహెచ్‌సీలో శనివారం ఓపి సేవలు నిలిపివేసి వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే బాధ్యులను కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో డాక్టర్ డి.మమత, ఎంఎల్‌హెచ్‌పి కె.విద్యాసాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఎ.మార్తండరావు, రమాదేవి, సరోజన, భాగ్యలక్ష్మీ, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## ప్రోబెల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*గణపురం, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలోని ప్రోబెల్ మోడల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద అనే బేధం లేకుండా కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు రక్షగా ఉండి అన్నా చెల్లెలుగా ఒక బంధాన్ని కొనసాగించాలని రాఖీ కట్టి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ల్యాదళ్ల కృష్ణ, పబ్బ శివ శంకర్, సుంకరి జగన్ రెడ్డి, ల్యాదళ్ల యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

**-ఏబివిపి ఆధ్వర్యంలో రక్షాబంధన్**

*చిట్యాల, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*



ఆడపిల్లలను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఏబివిపి వర్కింగ్ కమిటీ సభ్యుడు వేల్పుల రాజుకుమార్ అన్నారు. ఈమేరకు శనివారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, కళశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హైమా రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, విద్యార్థినీలు రాఖీలు కట్టి అన్నా చెల్లెల అనుబంధాలను చాటుకున్నారు. ఏబీవీపి నాయకులు నగేష్, రాకేష్, శశివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**-సివిల్ ఆసుపత్రిలో విధుల బహిష్కరణ, ర్యాలీ**

*చిట్యాల, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*



పశ్చిమబెంగాల్ రాజధాని కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి వైద్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆసుపత్రి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. వైద్యులు, స్టాఫ్‌నర్స్‌లు, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యురాలి అత్యాచారం, హత్య చేసిన నిందితులను ఉరితీయాలి

*మహాముత్తారం, ఆగస్టు 17, (ప్రభాతవార్త)*

కలకత్తాలో వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమితపై జరిగిన అత్యాచారం, హత్య చేసిన నిందితులను ఉరితీయాలని గిరిజన విద్యార్థి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు ఆలోతు రూబిన్ నాయక్ శనివారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రూబిన్ నాయక్ మాట్లాడుతూ..వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను ఉరితీస్తేనే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కావని అన్నారు. కావున ఇట్టి ఘటనపై సంబంధిత అధికారులు, ప్రభుత్వాలు నీరుగార్చకుండా బాధితురాలి ఆత్మశాంతి చేరేలా తగు తీర్పునివ్వాలని వారు డిమాండ్ చేశారు.

# వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**-వైద్యుల భద్రతకై నూతన చట్టాలు అమల్లోకి తీసుకరావాలి**

**-ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్**

*మహబూబాబాద్,ఆగస్టు17,(ప్రభాతవార్త*



కోల్‌కత్తాలోని ఆర్.జి కార్ వైద్యకళాశాల ఆసుపత్రి జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్ అన్నారు. శనివారం ఈ సంఘటనకు నిరసనగా స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులతో కలిసి అంబేద్కర్ సెంటర్ వరకు ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యురాల్యిపై హత్యాచారం జరుగడం చాలా బాధాకరం అన్నారు. దీనికి నిరసనగా ఉదయం 6గంటల నుండి ఓపి, సాధారణ ఆపరేషన్ సేవలు బంద్ చేయడం జరిగిందన్నారు. దేశంలో నేడు స్త్రీమూర్తికే రక్షణ లేకపోతే మరెవరికి రక్షణ ఉందని వారు ప్రశ్నించారు. ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సహాయం చేస్తుంటే నేడు వైద్యులకే రక్షణ కరువైందని అన్నారు. పశ్చింబెంగాల్‌లో మహిళా సిఎం అయి ఉండి మహిళపై ఇలాంటి అఘాయిత్యం జరిగి మూడు రోజులైనా నిందితులను పట్టుకోలేకపోవడం మహిళా లోకానికే సిగ్గుచేటన్నారు. సదరు మహిళను తీవ్రంగా హింసించి చంపారని అత్యంత సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి నిందితులకు వెంటనే శిక్షలుపడే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఎన్ని చట్టాలు వచ్చిన మహిళలకు రక్షణ్‌కుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో వైద్యులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యురాలిపై జరిగిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉదయం నుండి విధుల్లో ఉండి రాత్రి భోజనం చేశక విశ్రాంతి సమయంలో అఘాంతకుడు వచ్చి సదరు వైద్యురాలిపై విచక్షణ రహితంగా కత్తులతో పొడిచి అత్యాచారం చేశారని అట్టి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని యావత్ వైద్యుల తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యబృందం డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ ప్రమోద్‌రెడ్డి, అనిల్‌గుప్తా, డాక్టర్ తల్లాడ సతీష్, పాల్వాయి సౌజన్య, డాక్టర్ భారతి, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, స్టాఫ్‌నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**-రైల్వేఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ భరణిభానుప్రసాద్**

*మహబూబాబాద్,ఆగస్టు17,(ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ సెక్రటరీ భరణి భానుప్రసాద్ అన్నారు. శనివారం రైల్వే ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత 18నెలల నుండి డిఏ పెండింగ్‌లో ఉండడం వలన రైల్వే కార్మికులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని వెంటనే విడుదల చేయాలన్నారు. రైల్వేలో ఉన్న ఖాళీలను భర్తీచేయకపోవడం వలన ప్రస్తుతం ఉన్న కార్మికులపై పనిభారం పెరుగుతుందని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ ఉంటుందని ఎనిమిద వేతన సవరణ కమిటిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహబూబాబాద్ నుండి వరంగల్ వరకు గల సంఘ్ బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బాలాజినాయక్, చింతా మురళి, జెమ్స్ పాల్, వెంకటనారాయణ, నాగరత్నం, దశరథ, బల్విందర్‌సింగ్, అభిలాష్, బషీర్‌అలీ, స్వామి, రఫి, కిషోర్, రాంబాబు, సునీల్, లక్ష్మణ్, రమేష్, రాకేష్, రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలే ఆధునిక దేవాలయాలు

**-హైకోర్టు న్యాయవాది విప్లవ్‌కుమార్**

*మరిపెడ,ఆగస్టు17,(ప్రభాతవార్త*

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని పుస్తకం మనిషిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని హైకోర్టు అడ్వకేట్ విప్లవ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని చిల్లంచెర్ల జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పూర్వ విద్యార్థి బద్ది గణేష్ రూ.20వేల విలువైన లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విప్లవ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనిషిని ప్రగతివైపు నడిపించేవి పుస్తకాలే అని డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయ పుస్తకాలను చదువుకోవడం అలవర్చుకోవాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద జయ, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, కవిత, రవీంద్రకుమార్, యాకయ్య, సామ్సన్, సుధాకర్, కన్నాభాస్కర్, రహిమున్నిసా, గ్రామపెద్దలు మేకల కృష్ణ, వెంకట్‌రెడ్డి, సిరాజ్, అశోక్, మురళి, రాములు, అనిల్, సందీప్, మహేష్, నరేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్షా బంధన్‌తో దేశానికి రక్ష

*మరిపెడ,ఆగస్టు17,(ప్రభాతవార్త*



నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటు శనివారం మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ రక్షాబంధన్ ఆత్మీయ, అనురాగాలకు ప్రతీక అని ఒకరికి ఒకరు రక్షగా ఉండి అందరు కలిసి దేశానికి రక్షగా నిలబడాలన్నారు. పాఠశాలలో ఈ విధమైన వేడుకలు జరుపడం ద్వారా విద్యార్థుల మధ్య సోదరభావం పెంపొందుతుందని తద్వారా విశ్వమానవ సౌభ్రాతృత్వం సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బయగాని రామ్మోహన్, జనార్ధనాచారి, దేవుల, నెహ్రు, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదాబేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, మంజుశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాధవపురం పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

*మహబూబాబాద్ రూరల్,ఆగస్టు17,(ప్రభాతవార్త*

ఈ నెల 19న జరిగే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని మాధవపురం పాఠశాలలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రాఖీ పర్వదిన విశిష్టత గూర్చి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*కురవి,ఆగస్టు17,(ప్రభాతవార్త*



మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను శనివారం మండల సంఘం అధ్యక్షుడు బాలగాని నవీన్ అధ్యక్షతన సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన వీరుడు పాపన్న అని కొనియాడారు. అలాంటి వీరుని చరిత్ర ఊరువాడ తెలిసేవిధంగా వారి జయంతి కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో పాపన్న విగ్రహ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, చీకటి శ్రీనివాసులు, చిత్తనూరి శ్రీనివాస్, గోరు రాజన్న, కత్తి వీరన్న, రమేష్, వీరయ్య, శ్రీనివాస్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపు సిండికేట్లపై అధికారుల చర్యలు శూన్యమేనా

**-చర్యలు తీసుకోకుంటే లీగల్‌గా వెళ్లడానికి సిద్ధం**

**-20న మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు**

*బయ్యారం,ఆగస్టు17,(ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలో వైన్‌షాపుల సిండికేట్ మద్యం ప్రజల ప్రాణాలను హరిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంతో ప్రేక్షక పాత్ర వహించడంపై మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు మండిపడ్డారు. శనివారం బయ్యారంలో విలేఖరులతో మాట్లాడుతూ గత వారం రోజులుగా వైన్‌షాపుల సిండికెట్, స్పిరిట్ మద్యంపై, బెల్టుషాపులకు మద్యం విక్రయాలపై వరుస కథనాలు వస్తున్నా సంబంధిత శాఖ అధికారులు, అబ్కారిశాఖ మొద్దునిద్రలో ఉందా అని ప్రశ్నించారు. ఈ నెల 20వరకు సంబంధిత జిల్లా అధికారులు, అబ్కారిశాఖ అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రైవేట్ వాహనాల్లో సిండికేట్ మద్యం బెల్టుషాపులకు తరలిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ప్రైవేట్ వాహనాలు ఎవరు కూడా మద్యాన్ని తరలించడానికి రావొద్దని హితవుపలికారు. సిండికేట్ మద్యంలో సంబంధిత ప్రజాప్రతినిధులు మాముళ్లమత్తులో జోగుతూ వైన్ షాప్ నిర్వాహకులు ప్రభుత్వం నుండి వచ్చిన మద్యాన్ని బెల్టుషాపు నిర్వహకులకు అధిక ధరలకు విక్రయించడంతో వారు తండాలు, గ్రామాలు, గూడెంలలో విచ్చలవిడిగా విక్రయాలు చేయడం నేరం అని ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన ప్రభుత్వాలు ప్రజలు రోగాల బారిన పడేవిధంగా వ్యవహరించడం సహేతుకమైన విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా నివారణపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అదేవిధంగా సిండికెట్ మద్యం, స్పిరిట్ మద్యం, బెల్టుషాపు నిర్వాహకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి సిండికేటు మద్యానికి స్వస్తి పలికి బెల్టుషాపుల నిరోధానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల ఈ నెల 20న మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## బయ్యారంలో విద్యుత్‌శాఖ పొలంబాట

*బయ్యారం,ఆగస్టు17,(ప్రభాతవార్త*

మండలంలోని కొత్తపేట సెక్షన్ పరిధిలోని నాగారంతండా, నర్సాతండా తదితర గ్రామాల్లో రైతుల పొలాల వద్ద శనివారం విద్యుత్‌శాఖ డిఈ పెరుమాళ్ల విజయ్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్తంభాలను, విద్యుత్ వైర్లను తడి చేతులతో తాకవద్దన్నారు. ఏదైనా ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు తదితర సమస్యలు వస్తే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామన్నారు. రైతులు భద్రతా సూత్రాలను, విద్యుత్ పొదుపును పాటించాలన్నారు. రైతులు తమ మోటర్ల వద్ద కెపాసిటర్లను వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### గృహాల్లో బుగ్గలు వెలుగలేని పరిస్థితి

నెల్లికుదురు, ఆగష్టు 17, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని 5వ వార్డులో గత 2,3సంవత్సరాలుగా వార్డుకు చెందిన పలువురి గృహాల్లోకి విద్యుత్ సరఫరా లోవంతో బుగ్గలు,ఫ్యాన్లు సరిగ్గా తిరుగడం లేదని,నాటినుండి ఎన్నోసార్లు విద్యుత్ ఏఈ,లైన్‌మెన్ ఇంకా కిందిస్థాయి అధికారుల తెలిపినా,లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాదుడే లేదని అకాలనీ వాసులు ఆరూరి శ్రీనివాస్,యాకాంబ్రం,పులి నరేష్,కొట్టె సోమయ్య,గుండా రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మేము మండల కేంద్రంలో ఉంటున్నామా..! లేదా అడవిలో ఉంటున్నామా..మాకెందుకు లోవోల్టేజీ కరంటు వస్తుందని,అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.బుగ్గలు వెలుగక పోవడంతో రాత్రిల్లు విష సర్పాలు ఇండ్లలోకి వచ్చిన దాఖలాలు ఉన్నాయని,ఫ్యాన్లు తిరుగక పోవడంతో రాత్రిళ్ళు దోమల బారిన పడి విషజ్వరాలు పలుసార్లు వచ్చాయన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని లేని యెడల కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్‌సెల్‌లో విద్యుత్ అధికారులపై పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## హత్యచేసిన నిందిలుతులను కఠినంగా శిక్షించాలి

తొర్రూరు,ఆగష్టు 17,(ప్రభాతవార్త)



వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.పశ్చిమ బెంగాల్లో వైద్యురాలి హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ వైద్యులు,ప్రభుత్వ ఆసుపత్రి,ఏరియా ఆసుపత్రి సిబ్బంది శనివారం డివిజన్ కేంద్రంలో నిరసన తెలిపారు.ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం,ఏరియా ఆసుపత్రి వైద్యులు అంబేద్కర్ విగ్రహంగా ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ రక్షణ లేకుండా వైద్య సేవలు అందించాలంటే భయాందోళనకు గురికావాల్సిన వస్తుందన్నారు.వైద్యులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరారు.రోగి ప్రాణాలకు కాపాడేందుకు వైద్యులు శ్రమిస్తారని,ఎవరూ కావాలని నిర్లక్ష్యం చేయరని చెప్పారు.ఏదైనా దఱనుకోని సంఘటన జరిగితే తప్పును వైద్యులపై నెట్టడం,దాడులు చేయడం సరికాదన్నారు.పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీకర్ వైద్య కళాశాల ఆసుప్రతిలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ జ్యలిత, మీరాజ్, రమేష్, శంకర్, ప్రియాంక, నందన,చైతన్య,ప్రవీణ్,ప్రైవేటు ఆసుపత్రాఉల వైద్యులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయం

చిన్నగూడూరు,ఆగష్టు17,(ప్రభాతవార్త)

బహుజనుల సమసమాజ స్థాపనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయమని గోపా జిల్లా అధ్యక్షుడు కుర శ్రీనివాస్ అన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని శనివారం మండలకేంద్రంలో పాపన్నచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాపన్నగౌడ్ బహుజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. 12000మందితో దళాన్ని ఏర్పాటు చేసి మొగలులపై దాడి చేసి రాజ్యాధికారిన్ని చేపట్టిన మహావీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చీకటి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, కొమురవెల్లి, వెంకన్న, గాడిపెల్లి శ్రీనివాస్, వెంకన్న, అంబరీష, శ్రీనివాస్, యాకుబ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## నామమాత్రపు ఆరోగ్య వైద్య శిబిరాలు

### వైద్య శిబిరం నిర్వహించిన తెల్లారే బాలుడు మృతి

ఇనుగుర్తి,ఆగష్టు 17, (ప్రభాతవార్త)



మండలంలోని అయ్యగారిపల్లిలో శుక్రవారం స్థానిక డాక్టర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఏం ఫరువాలేదు అని చెప్పిన తెల్లారే నాలుగు సంవత్సరాల బాలుడు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది.మృతుని తల్లితండ్రులు రాజారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...తమకు నలుగురు సంతానమని అందులో బాలుడు చిన్నవాడన్నారు.గత మూడు రోజులుగా జ్వరం వస్తుందని స్థానిక ఆర్ఎంపికి చూపించిన తగ్గకపోవడంతో అయ్యగారిపల్లిలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించగా క్యాంప్ డాక్టర్ వద్దకు వెళ్ళి బాలున్ని చూపించామన్నారు.డాక్టర్ రక్త పరీక్షలు నిర్వహించి రెండు సిరప్‌లు ఇచ్చి బయపడాల్సిన పనిలేదని చెప్పి పంపించాడని,అదే రోజు రాత్రి పిట్సులాగ వచ్చి శరీరం చల్లపడి పోయి మృత్యువడిలోకి జారుకున్నాడని దు:ఖంతో వివరించారు.సరియైన సమయంలో వైద్యం అంది ఉంటే పసివాడి ప్రాణం పోయేది కాదని, మండలవ్యాప్తంగా జ్వరాలకు పరీక్షలు సరిగ్గా నిర్వహించలేదని,తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహించడంతో బాలునికి ఈ పరిస్థితి దాపురించిందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలను రోగాల బారినుండి కాపాడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## బంగ్లాదేశ్‌లో దాడులను సహించేది లేదు

నర్సింహులపేట,ఆగష్టు 17, (ప్రభాతవార్త)

బంగ్లాదేశ్‌లో భారత హిందువులతో సహా ఇతర మైనారిటీలపై దాడులు చేయడం హేయమైన చర్య అని తెలంగాణ రాష్ట్ర బిజెపి ధార్మికసెల్ కన్వీనర్ అన్నా వజ్జల సూర్యప్రకాష్ తీవ్రంగా ఖండించారు.శనివారం ఓ ప్రకటలో తెలుపుతూ....పొరుగు దేశంలోని హిందువులు,ఇతర మైనారిటీల భద్రతపై 140కోట్ల భారతీయులు ఆందోళన చెందుతున్నారన్నారు. దాడులకు పాల్పడుతన్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

నర్సింహులపేట,ఆగష్టు 17, (ప్రభాతవార్త)



సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని మండల కాంగ్రేస్ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో బాదితులకు రూ.9లక్షల 58వేల చెక్కులను పలువురికి అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ ఆదేశాల మేరకు ప్రజాపాలనలో బాగంగా ప్రజల ఇండ్లవద్దనే చెక్కులను అందచేస్తున్నట్లు తెలిపారు.ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఎంపి రేవంత్‌రెడ్డికి,మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి ఇ్రరి లింగారెడ్డి,చిర్ర సతీష్,రేఖ అనీల్,పొన్నం శ్రీకాంత్,కాస యాకయ్య,దోమల యాదగిరి,గుండగాని వెంకన్న,చల్ల మదు,కొమ్ములవంచ యూత్ అధ్యక్షులు సురేష్,ముంగిమడుగు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

చిన్నగూడూరు,ఆగష్టు17,(ప్రభాతవార్త)



మండలకేంద్రం నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. వేసవికాలంలో మండల కేంద్రం చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేసుకొని అట్టి ఇసుక ఈ సమయంలో పట్టణ ప్రాంతాలకు యదేచ్ఛగా రవాణా చేస్తూ ఇసుక ట్రాక్టర్ యజమానులు కాసులు సంపాదిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా కట్టడి చేయాల్సిన అధికారులు మాత్రం చూసిచూడనట్లు తమ పనులు తాము చేసుకుంటూ వెళ్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**తహశీల్దారు వివరణ**

ఇప్పటి వరకు తమకు అక్రమ ఇసుక రవాణా, డంపింగ్ గురించి తెలియదని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు వివరణ ఇచ్చారు.

# తొర్రూరు వార్త

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం : డిఎంహెచ్ఓ

తొర్రూరు,ఆగష్టు 17,(ప్రభాతవార్త)



సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని డిఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మరళీధర్ తెలిపారు.సీజనల్ వ్యాధులపై శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజుతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు.ప్రతీ రోజు సీజనల్ వ్యాధులకు సంబంధించి ఓపి,ఐపీ ఎంతమంది తనకు నివేదికలు పంపాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.మందులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని,డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ తరపున అప్రమత్తంగా ఉండి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలు సైతం ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు.ఎవరికి వారు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు,మున్సి పాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించవొమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జ్యలిత,డాక్టర్ మీరాజ్,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా వినయ్‌కుమార్

నర్సింహులపేట,ఆగష్టు 17, (ప్రభాతవార్త)

నూతన మండల వ్యవసాయ అధికారిగా వినయ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విదులు నిర్వహించిన వ్యవసాయ అధికారి రామకృష్ణ వరంగల్ జిల్లా దామరకు బదిలిపై వెళ్లగా,ఖమ్మం జిల్లా నుండి వినయ్‌కుమార్ మండల బాధ్యతలు తీసుకున్నారు.

## మెడికల్ విద్యార్థి మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల, ఆగష్టు17 (ప్రభాతవార్త)



పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో అత్యాచారంచేసి మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని గార్లమండల వైద్యులు, వైద్య బృందం డిమాండ్ చేశారు. వైద్యవిద్యార్థిని మృతికి నిరసిస్తు దోషులను విడిచి పెట్టవద్దని న్యాయం చేయాలంటు శనివారం వైద్యులు, వైద్యబృందం స్థానిక కమ్యూనిటి ఆరోగ్యం కేంద్రం ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఈనెల8న రాత్రి విధులు నిర్వర్తించి అనంతరం నిద్రించిన వైద్యవిద్యార్థిని అత్యాచారంచేసి హత్యకు పాల్పడిన దోషులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యవిద్యార్థిని మృతికి తమ ప్రగాఢసానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హనుమంత్, డాక్టర్ అన్నపూర్ణ, హెడ్‌నర్సు స్వాతి, నర్సింగ్ అధికారులు మెర్సి, సుజయ, రమాదేవి, సవిత, యుగేందర్, స్పందన, నాగమణి, పుష్ప, ఏఎన్ఎంలు యాకలక్ష్మి, లత, ఫార్మసిస్టు జ్యోతి, లాబ్ టెక్నిషియన్ మునీష్, ఓటి అసిస్టెంట్ రవీందర్, ఎఫ్ఎన్ఓ పుష్ప, సిబ్బంది, తదితరులున్నారు.

## మౌనపోరాట మహిళ ఆసుపత్రి పాలు

*భీమదేవరపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :*

భర్త ఆచూకి కోసం మౌన పోరాటం చేస్తున్న ఆంధ్ర యువతి ఆసుపత్రి పాలయ్యింది. శనివారం రోజున రాజమండ్రి జిల్లాకు చెందిన చిడిపి చంద్రకళ గత వారం రోజులుగా హనుమకొండ జిల్లా, ముల్కనూర్ గ్రామానికి చెందిన తన భర్త అయిన బొల్లంపల్లి రంజిత్ కుటుంబ సభ్యులు ఆచూకీ తెలుపకపోవడంతో భర్త ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తున్న యువతిని భర్త కుటుంబ సభ్యులు వేదింపులు గురి చేయంతో గుండెపోటు వచ్చి ఆసుపత్రి పాలయ్యింది. భీమదేవరపల్లి మండల దళిత సంఘం నాయకులు హుటావుటిన ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజులుగా భర్త ఆచూకి కోసం పోరాటం చేస్తున్న బాధితురాలికి స్థానిక మహిళా




సంఘం నాయకురాలు మహిళలు న్యాయం చేయాలని త్వరితగతిన న్యాయం చేయకుంటే మహిళలతో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు.

## ఒకే దొంగ 21 దొంగతనాలు

### నాలుగు లక్షల 50 వేలు నగదుమూడు బైకులు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం

*వరంగల్ క్రైమ్, ఆగస్టు 17, ప్రభాతవార్త :*



హనుమకొండ నగరంలో ఒకే దొంగ మొత్తం 21 దొంగతనాలు చేసి శనివారం హనుమకొండ సుబేదారి పోలీసులకు చిక్కాడు శనివారం సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి వివరాలను వెల్లడించారు. భూతరాజు సందీప్ (21) గతంలో దొంగతనాలుచేసి ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించిన కూడా బుద్ది రాలేదు.. మరల దొంగతనానికి ప్రయత్నిస్తుండగా సుబేదారి పోలీసులకు శనివారం పట్టుకొన్నారు. పట్టుబడ్డ భూతరాజు సందీప్ గతంలో సాయి కేర్ హాస్పిటల్‌లో పని చేసేవాడు. హనుమకొండ సుబేదారి పిఎస్ పరిధిలోని హంటర్ రోడ్‌లో సుబేదారి పోలీసులు శనివారం నాడు వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా భూతం రాజు సందీప్ పోలీసులను చూసి పారిపోతుండగా సుబేదారి పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా అతను గతంలో సాయి హాస్పిటల్ నందు రిసెప్షనిస్టుగా పని చేసినట్టు వచ్చే జీతం సరిపోక తాగుడుకి జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం దొంగతనాలు చేస్తున్నట్టు తెలిపాడు. నగరంలో రాత్రివేళ తాళం వేసిన షాపులు పగులుకొట్టి 5 దొంగతనాలు చేసినట్టు, పోలీసుల విచారణలో తెలిపారు. 4 లక్షల 50 వేల నగదును తాళాలు వేసిన షాపులు పగలగొట్టి దొంగతనం చేసినట్లు హైదరాబాద్ హనుమకొండలో నగరంలో కలిపి మూడు బైకులు, మూడు సెల్‌ఫోన్లు దొంగిలించినాడు. గత సంవత్సరంలో దొంగతనం కేసులో జైలుకు వెళ్ళిన ఈ సంవత్సరంలో రిలీజ్ అయ్యి దొంగతనంలో అనుభవం ఉన్న అతడికి మరల దొంగతనం చేయాలని ఆలోచన వచ్చి అనువుగా ఉన్న షాపుల వైపు అనుమానంతో తిరుగుతుండగా సుబేదారి పోలీస్ సిబ్బంది అతడిని పట్టుకొని అరెస్టు చేశారని సుబేదారి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో చురుకైన పాత్ర పోషించిన ఎయస్ఐ పాపయ్య మరియు అలీ కానిస్టేబుల్‌ను ఇన్స్‌పెక్టర్ పి.సత్యనారాయణరెడ్డి అభినందించారు.

## ద్విచక్ర వాహనం డీకొట్టడంతో క్షౌరశాల యజమాని మృతి

*సంగెం, ఆగస్టు 17, ప్రభాతవార్త*

క్షౌరాలు చేసి జీవనం గడిపే ఓ నిరుపేద కుటుంబ యజమాని అత్యంత వేగంతో ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనం డీకొట్టడంతో క్షౌరశాల యజమాని అక్కడికక్కడే మృతిచెందిన సంఘటనతో ఆ రెండు గ్రామాల ప్రజలు ద్రిగ్భాంతికి లోనయ్యారు. వివరాల్లోకి వెళితే సంగెం మండల ఎస్ఐ లావుడ్య నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామానికి చెందిన సూత్రపు సదయ్య(56) ఇతని వృత్తి క్షౌరాలు చేసుకొని జీవనం గడుపుతుంటాడు. ఇతనికి భార్య స్వరూప, ఇద్దరుకుమారులు, ఒక కుమార్తె వీరికి వివాహం గావించారని ఇతని కుమారులు ఎవరికి వారే క్షౌరాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఇటీవల తీగరాజుపల్లి గ్రామ రేషన్ డీలర్ స్వర్గీయ బత్తుల దూడయ్య తల్లి మరణించడంతో దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు క్షౌరాలు చేసిన సదయ్య అనంతరం అనికుండబడిన టీవీఎస్ 50 టూవిలర్ బైక్‌పై స్థానిక హెచ్‌పి పంపులో పెట్రోలు పోయించుకోవడానికి వెళుతున్న ఈ క్రమంలో వరంగల్‌కు చెందిన కరీమాబాద్ నివాసి అగు కొక్కండ నిఖిల్(21) ఇతను చింతనెక్కొండ నుండి కేటిఎంఆర్‌సిటిఎస్03ఎఫ్ఇ6073 టూవిలర్ బైక్‌పై ఇతను వరంగల్‌కు వెళుతున్న క్రమంలో ఎడమవైపు ఉండాల్సి ఉండగా సదయ్య కూడా ఎడమ వైపు వెళుతున్న క్రమంలోనే కుడివైపు పెట్రోల్ బంక్ ఉండటంతో క్రాసింగ్ అవుతున్న సమయంలోపే చింతనెక్కొండ నుండి కేటిఎం బైకుపై వస్తు నిఖిల్ అత్యంత వేగంగా రావడంతో టీవీఎస్50 టూవిలర్‌ను వెనుకవైపు



నుండి బలంగా గుద్దడంతో సదయ్య ఎగిరి కింది పడటం వల్ల తలకు తీవ్రంగా గాయం అవ్వడం వల్ల సదయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజిఎంకు తరళించామని కేసు నమోదు చేసి ఎస్ఐ నరేష్ తెలిపారు. ఇదిలా ఉంటే మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని ఇతని స్వగ్రామం మండల పరిధిలోని గవిచర్ల గ్రామం కాగా కొన్నేండ్ల క్రితం తీగరాజుపల్లి గ్రామానికి వలుస వచ్చి ఇదే గ్రామంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటూ క్షౌరాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఇతని మృతితో అటు గవిచర్ల గ్రామంలోనూ ఇటు తీగరాజుపల్లి గ్రామ ప్రజలు ద్రిగ్భంతికి లోనయ్యారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరారు. మృతికి కారకుడైన నిఖిల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## అనాద గిరిజన వృద్దురాలికి ఆర్థిక సహాయం

*గార్ల, ఆగష్టు17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని శేరిపురం పంచాయితీ మర్రిగూడెం గ్రామానికి చెందిన 90సంవత్సరాలు వయస్సు మీదపడిన అనాద వృద్దురాలికి కాంగ్రెస్‌పార్టి గ్రామనాయకులు భూక్య బాలు సరిత దంపతులు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన వృద్దురాలు దస్లీ వయస్సు మీదపడి పక్షవాతం రావడంతో నడవలేని స్థితిలో ఉంటు ఒకపూట తిని తినకుండా కాలం గడుపుతుంది. ఈమద్య కాలంలో తన కుమారుడు కాస్త చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో చిన్నపాకలో నిత్యజీవనం గడుపుతుండటం నిత్యం భూక్యబాలు అటుగా వెళ్తూ, వస్తూండటం వృద్దురాలు దీనమైన స్థితిని గమనిస్తు హృదయం చలించిపోవడంతో దంపతులు నిత్యం ప్రవేటు, కూలీ చేయగా వచ్చిన సోమ్ము నుండి 5,016రూపాయలను శనివారం గ్రామపెద్దల సమక్షంలో అందజేసి మానవత్వం చాటుకున్నారు. అనారోగ్యంతో ఉన్న వృద్దురాలి బాగోగులకు ఖర్చుచేయాలని సూచించారు. ఎటువంటి సౌకర్యాలు లేక జీవత్సవంలా బ్రతుకుతున్న వృద్దురాలు దస్లీకి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రత్యమ్నాయ జీవనం కోసం మార్గాలను చూపాలని ఆయన కోరారు. ఈసందర్బంగా గ్రామపెద్దలు, గ్రామస్తులు భూక్య బాలు సరిత దంపతులను అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు నరేష్, తావ్రియావల్మ, రవి, పూల్‌సింగ్. రాంబాబు, రమేష్, హరిసింగ్, చిన్ని, అజ్మిర రమేష్, తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## గుట్కా అమ్మకాలను ప్రోత్సహించేది లేదు

### ఎసిపి మట్వాటా

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :*

గుట్కా అమ్మకాలను ప్రోత్స హించేది లేదని వరంగల్ మట్వాడా పోలీసు అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.



గత 4 రోజులుగా వార్త దిన పత్రికలో ప్రచురితమైన కద నాలపై వార్త ప్రతినిధులు ఆయ నను సంప్రదించారు. ఈ సం దర్భంగా ఆయన ప్రభుత్వ నిషేదిత టొబాకో ప్రొడక్ట్స్ అవి మ్మనవారిపై కేసులు పెట్టనట్లు తెలిపారు. ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కోర్టు ఆదేశాలను గౌరవిస్తామని, కోర్టు సూచనలు తూచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిషేదించిన ప్రొడక్ట్స్ ఎవరు అమ్మినా, కొన్నా చూస్తూ ఊరుకోమని చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. సాధారణ ప్రజలు పోలీసులకు సహకరించి అమ్మకాలపై దృష్టి సారించి సరియైన వివరాలు వెల్లడిపై పట్టుకొని కేసులుచేస్తామన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*మల్హర్‌రావు, ఆగష్టు 17, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల పాత రుద్రారం గ్రామానికి చెందిన నాగరపు రాజేందర్(38) అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుడి భార్య నాగరపు లింగమ్మ తెలిపిన వివరాల ప్రకారం,,తమ కుమారుడి వైద్య ఖర్చుల నిమిమతతనం చేసిన అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన తన భర్త రాజేందర్ ఈనెల 15వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అది గమనించి వెంటనే హనుమకొండ ఆసుపత్రికి తరలించడం జరిగిందని చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఆమె కొయ్యూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.

## జీవితంపై విరక్తిచెంది యువకుడి ఆత్మహత్య

*దేవరుప్పుల, ఆగష్టు 17 ప్రభాతవార్త :*



ఆర్థిక ఇబ్బందులతో మానసిక ఒత్తిడికి గురైన ఓ యువకుడు జీవి తంపై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దేవరుప్పుల మండలకేంద్రంలో నెలకొంది. సం ఘటనకు సంబంధించి యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరుప్పుల మండలకేంద్రంలోని దాస గాని రంజిత్ (24) కారుడ్రైవింగ్ చేస్తు జీవనోపాధి పొందుతున్నాడని, రెండునెలల క్రితం కారు తీసుకుని ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురికాగా, సంఘటనలో కారు పాడైపోయిందని, అలాగే రంజిత్ గాయాలు పాలు కావడంతో కారు కిస్తీలు కట్టుకోలేక, తీవ్ర కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన మానసిక ఒత్తిడికి గురై జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఎవరూలేనిసమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సంఘటనపై యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు.

# రెవెన్యూ పెంచేందుకు అధికారులు కృషిచేయాలి

## -పన్నుల వసూళ్లలో జాప్యం తగదు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రెవెన్యూ పెంచేందుకు మున్సిపల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో పురపాలక కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పన్నులు వసూలు, ట్రేడ్ లైసెన్స్, ప్రచార హోర్డింగ్ అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, రెంటల్ ఛార్జెస్, జరిమానాలపై ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటూ ఆదాయం పెంచాలన్నారు. సంవత్సరానికి రెండుసార్లు పన్నులు వసూళ్లు తప్పనిసరిగా క్రమబద్ధంగా జరగాలని, పన్నుల వసూళ్లలో జాప్యం తగదన్నారు. లైసెన్స్‌ల జారీ, రెన్యువల్ కొరకు పన్నుల వసూళ్ల కొరకు మేళా నిర్వహించాలన్నారు. భవన నిర్మాణాల అనుమతులు నిర్ణీత వ్యవధిలో ఇస్తూ లేఔట్స్ చేయని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు తొలగింపు చేస్తూ నివేదిక అందించాలన్నారు. మున్సిపాలిటీలో ఐదువార్డులను ఎంపికచేసి అన్ని రంగాలలో ప్రగతి సాధించిన వార్డులకు అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతిరోజున ఉత్తమ వార్డులకు ప్రశంసపత్రాలు అందచేస్తామన్నారు. ఈనెల 17నుంచి సెప్టెంబరు 15వ తేదీ వరకు స్వచ్ఛ పచ్చదనం కార్యక్రమాన్ని నెలరోజులపాటు పొడిగించడం జరిగిందన్నారు. ప్రతీ వార్డులోను ప్రతీ శుక్రవారం ఫ్రైడే.. డ్రై డే నిర్వహించాలన్నారు. పాత టైర్లు, కొబ్బరిబోండాలు, పనిచేయని కూలర్‌లలో నీరు నిలిచి దోమ లార్వా పెరుగుతుందని, సంబంధిత పనికిరాని వస్తువులను తొలగించాలన్నారు. పందులు మున్సిపాలిటీకి దూరంగా ఉంచాలని, అదే విధంగా వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తలు తెలియచేయాలన్నారు. డెంగ్యూ కేసులు ఉన్న చోట ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా గతంలో డెంగ్యూకేసులు నమోదైన ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టి మొక్కలు లేని చోట నాటుతూ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మురుగుకాలువలు పూడిపోయిన చోట దోమ లార్వా పెరుగుతుందని, మురుగునీరు పారేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామునూరు పోలీస్ ఏసీపీ కార్యాలయమును తనిఖీ చేసిన సీపీ



హన్మకొండజిల్లా బూరో- ప్రభాతవార్త: మానుమూరు పోలీస్ డివిజన్ కార్యాలయమును వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం మామునూరు ఏసీపీ కార్యాయమునకు చేరుకున్న పోలీస్ కమీషనర్‌కు ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ డివిజన్ కార్యామయునకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమీషనర్ పరిశీలించడంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా ఉన్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితి గతులపై పోలీస్ కమీషనర్ ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా డివిజనల్ పోలీస్ అధికారులతో కమీషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనితీరుపై సమీక్షా జరిపారు చిరగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని, ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని, ముఖ్యంగా డాయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధజతులకు సహాయం అందించాలని పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయం ఆవరణంలో పోలీస్ కమీషనర్ మొక్కలు నాటారు. మామునూరు గీసుగొండ, ఏనుమాముల ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాబులాల్, రాఘవేందర్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, సంగెం, పర్వతగిరి, ఐనవోలు, ఎస్ఐలు నరేష్, ప్రవీణ్, కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నయింనగర్ వంతెన నిర్మాణ పనుల పరిశీలన

## నిర్దేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలి.

## నగర మేయర్, కమిషనర్

పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త : గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి శనివారం సాయంత్రం జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నయీంనగర్ నాలాపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వర్టికల్ నగర మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వర్టికల్ గార్డెన్ లైటింగ్ ప్రదేశాలను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించాలని అధిఆరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ బల్దియా ఈఈలు, డీఈలు ఇరిగేషన్ డిఈ తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకతతో పీహెచ్‌డీ ప్రవేశాలు చేపట్టండి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17 ప్రభాతవార్త :



పారదర్శకతతో పీహెచ్‌డీ ప్రవేశాలు చేపట్టండి అని కేయూ వీసీ ఇన్‌చార్జి వాకాటి కరుణ కోరారు. శనివారం వీడియోకాన్ఫరెన్స్‌లో వివిధ విభాగాల డీన్‌లు విభాగ అధిపతులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో హైదరాబాద్ నుంచి మాట్లాడారు. ప్రవేశ ప్రక్రియను వారం రోజులలో పూర్తిచేయాలని, లోటుపాట్లు లేకుండాచేయాలని, మెరిట్ లిస్టును కూడా ప్రకటించాలని, మార్చి 31లోపు ఉననన ఖాళీలను చూపాలని కోరారు. దీనికి సంబంధించిన అనుమతులు పాలకమండలి సమావేశంలో తీసుకున్నట్లు తదనుగుణంగా ఉత్తర్వులు కూడా జారీచేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి వెల్లడించారు. డీన్‌లు, విభాగ అధిపతులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు లేవనెత్తిన సందేహాలకు నివృత్తిని ఇచ్చారు. సోషల్ సైన్స్ విభాగ డీన్ ఆచార్య టి.మనోహర్, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య ఎ.జ్యోతి, విద్యా విభాగ డీన్ ఆచార్య ఎన్.రామనాథ కిషన్ ఆఫ్ లైన్‌లో కమిటీ హాల్‌నుంచి పాల్గొనగా ఇంజనీరింగ్, లా, సైన్స్ విభాగాల డీన్‌లు ఆచార్య ఎం.సదానందం, ఆచార్య ఎం.శ్రీనివాస్, ఆచార్య జి.హనుమంత్ ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ డా.కోలాశంకర్, విభాగాల హెడ్‌లు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు డీన్‌లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

## -ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి జి.మురళీధర్

మహబూబాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త



సీజనల్ వ్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో రోగుల ప్లేట్‌లెట్స్ తగ్గుతున్న వారి వివరాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖకు అందజేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఐ ఎజి పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగిగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ నిమిత్తం తెలంగాణ డయాగ్నస్టిక్ హాబ్‌కు పంపించాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో అందించే సేవలు, బెడ్‌చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించే విధంగా అన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలి

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త



నూతన చట్టాలను అనుసరిస్తూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. గ్రేవ్‌కేసులు, మర్డర్‌కేసులు, రేప్, పోక్సో కేసులపై అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతం వారికి సైతం అవగాహన కల్పించాలన్నారు. నిందితునికి శిక్ష పడినప్పుడే ప్రజలకు పోలీస్‌శాఖపై నమ్మకం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో టౌన్ డిఎస్పి తిరుపతిరావు, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, సిఐలు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

## -జడ్జి తిరుపతి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు17,ప్రభాతవార్త

సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, మహత్మజ్యోతిబాపులే విద్యాలయాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు అందరు పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, ఆరోగ్య విషయాలు, వారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ప్రతి నెల జిల్లా పరిధిలోని అన్ని రకాల వసతిగృహాలను సందర్శించి అక్కడున్న వసతులపై నివేదికలను ఉన్నతాధికారలుకు పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లల చేత మాధకద్రవ్యాలను అక్రమ రవాణా చేయించడం, వారికి అలవాటు చేయించడం వలన తమ ఆరోగ్యాలను నాశనం చేసుకోవడమే కాకుండా పోలీసుల చేతిలో చిక్కి వారి భావిజీవితాలను ఆగం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వర్‌రావు, న్యాయవాదులు మహేందర్, బాలాజీ, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్, వార్డెన పాల్గొన్నారు.

